
ఆంధ్రజ్యోతి

andhrajyothy.com

శనివారం ఉష్ణోగ్రత గరిష్ఠం 31.6 : కనిష్ఠం 20.4



కామారెడ్డి జిల్లా వార్తలు

5

ఆదివారం 29 జూన్ 2025

జిల్లా స్థాయి ట్రయాథ్లాన్ ఎంపికలు

కామారెడ్డి టౌన్, జూన్ 28(ఆంధ్రజ్యోతి): కామారెడ్డిలోని ఇందిరాగాంధీ స్టేడియంలో శనివారం అండర్-14,12,10 ట్రయాథ్లాన్ బాలబాలికలకు వివిధ అంశాల్లో ఎంపికలు నిర్వహించినట్లు అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి అనిల్ తెలిపారు. ఈ ఎంపికలో యోగి, శాన్విత్‌రెడ్డి, శ్రీవల్లిక, ఈశ్వర్, అశ్విని, అర్చన, రాణాప్రతాప్, నిహారిక, దేవిదాస్, కృష్ణమూర్తి, రామ్‌చరణ్, పండరి, జోయ, గీతమ్, సింధూ, శ్రీగణేష్, కార్తికేయ, విహాన్‌రెడ్డి, ధనశ్రీలు ఎంపికైనట్లు తెలిపారు. వీరు వచ్చేనెల 6న హన్మకొండలోని జేఎన్ స్టేడియంలో పాల్గొంటారని తెలిపారు.

కామారెడ్డి జీజీహెచ్ ఆసుపత్రి



మాయ చేసి.. మాయం చేస్తున్నారు!

- జీజీహెచ్‌లో నిధుల వినియోగంపై తీవ్ర విమర్శలు
- ఆరోగ్యశ్రీ నిధులు పక్కదారి పట్టించారనే ఆరోపణలు
- రూ.40 లక్షల నుంచి రూ.60 లక్షలు పక్కదారి?
- చక్రం తిప్పుతున్న గతంలో ఆరోగ్యశ్రీ కో ఆర్డినేటర్
- హెచ్‌డీఎస్ ఆమోదం లేకుండా ఇష్టారీతిన ఖర్చులు
- పెట్టిన ఖర్చులను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లే ప్రయత్నం
- లోపాలను గుర్తించి ఆగ్రహం వ్యక్తం చేసిన కలెక్టర్
- నిబంధనలకు విరుద్ధంగా పోస్టులకు అనర్హుల నియామకం
- ఇష్టారీతిన వైద్యుల ప్రవర్తన

కామారెడ్డి టౌన్, జూన్ 28(ఆంధ్రజ్యోతి): కామారెడ్డి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి (జీజీహెచ్)లో కొందరు సిబ్బంది మాయ చేసి నిధులను మాయం చేస్తున్నారనే విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ఉన్నతాధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో ఇష్టారీతిన వైద్యులు హాజరు అవుతున్నా పట్టించుకోకుండా, తమకు అనుకూలంగా ఉన్న అనర్హులకు ప్రాధాన్యత గల పోస్టులకు నిబంధనలకు విరుద్ధంగా నియామకం చేసి వారికి పెత్తనం ఇచ్చారని తెలుస్తోంది. గత రెండు రోజుల క్రితం ఓ గైనిక్ వైద్యురాలి లీలలు బయటపడగా ప్రస్తుతం నిధులు దుర్వినియోగంపై తీవ్ర చర్చ సాగుతోంది. ఈ నిధుల దుర్వినియోగంలో గతంలో ఆరోగ్యశ్రీ కో ఆర్డినేటర్‌గా వ్యవహరించి ప్రస్తుతం ఆర్ఎంవోగా ఉన్న ఓ వైద్యుడు చక్రం తిప్పుతున్నట్లు తెలుస్తోంది. హెచ్‌డీఎస్ (హాస్పిటల్ డెవలప్‌మెంట్ సొసైటీ) ఆమోదం లేకుండా నిబంధనలకు విరుద్ధంగా ఇష్టరీతిన నిధులు ఖర్చులు చేసి దాదాపు రూ.40 లక్షల నుంచి రూ.60 లక్షల వరకు పక్కదారి పట్టించారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఖర్చులకు సంబంధించిన బిల్లులతో కూడిన ప్రొసీడింగ్ కాపీలను కలెక్టర్ చెంతకు చేరడంతో లోపాలను గుర్తించిన కలెక్టర్ సదరు ఉన్నతాధికారిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసినట్లు సమాచారం. ఇదిలా ఉంటే ఇక ఆసుపత్రిలోని మార్చురీకి వెళ్లేదారి బురదమయం అయి దోమలకు ఆవాస కేంద్రంగా మారింది. కనీసం వాటి మరమ్మతులకు నిధులు లేవు కానీ తమకు నచ్చిన వాటికి ఖర్చులు చేస్తున్నారు. ఏ స్థాయిలో ఆసుపత్రిలో అధికారులు పని చేస్తున్నారనేది తెలుస్తోంది. అసలు ఉన్నతాధికారులు పర్యవేక్షణ చేయకపోవడంతోనే ఎవరికి నచ్చినట్లు వారు ప్రవర్తిస్తున్నారనే విమర్శలు లేకపోలేదు.

రూ.40 లక్షల నుంచి రూ.60 లక్షల పక్కదారి

కామారెడ్డి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో ఆరోగ్యశ్రీ నిధులు ఎప్పటి నుంచో పక్కదారి పట్టిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. దాదాపు రూ.40లక్షల నుంచి రూ.60లక్షల వరకు ప్రస్తుతం నిధులు దారి మళ్లించారని తెలుస్తోంది. ఇష్టారీతిన నిధులు ఖర్చుచేసి వాటి ఆమోదానికి తీసుకెళ్లడంపై ఏ మేర నిబంధనలు విస్మరించారో అర్థం చేసుకోవచ్చు. దీనింతటికీ కారణం గతంలో నిజామాబాద్‌లో ఆరోగ్యశ్రీ కో ఆర్డినేటర్‌గా పని చేసిన వ్యక్తి చాతుర్యం ఉన్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఆరోగ్యశ్రీలో పనిచేసే ఓ వ్యక్తి సైతం బిల్లులు తీసుకుని వచ్చి ఆ నిధుల పక్కదారిలో సహాయం చేస్తున్నాడని సమాచారం. ఆరోగ్యశ్రీ ద్వారా అందించిన చికిత్సలకు సంబంధించి 100 శాతం నిధులు విడుదల చేస్తే అందులో 20 శాతం ట్రస్ట్ వివిధ సౌకర్యాల కల్పనకు ఉంచుకుని మిగిలిన 80 శాతం నిధులను విడుదల చేస్తోంది. ఈ నిధులలో 45 శాతం హెచ్‌డీఎస్ అకౌంట్‌లో మరో 35 శాతం సేవలు అందించిన డాక్టర్‌లు, నర్సులు, ఇతర సిబ్బందికి అందించాల్సి ఉంటుంది. ఇలా దాదాపు జీజీహెచ్‌లో లక్షల నిధులు జమ అయ్యాయి. ఈ నిధులను ఖర్చు చేయాలంటే హెచ్‌డీఎస్ కమిటీ ఆమోదం చెందాల్సి ఉంటుంది. ఈ కమిటీలో చైర్మన్‌గా కలెక్టర్, కన్వీనర్‌గా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, ఎంపీ, జిల్లాలోని ఎమ్మెల్యేలు ఉంటారు. ప్రతీ మూడు నెలలకోసారి సమావేశం నిర్వహించి మినిట్స్ రాసి చైర్మన్ ఆమోదం పొందాక నిధులను ఖర్చు చేయాల్సి ఉంటుంది. కానీ ఎలాంటి హెచ్‌డీఎస్ మీటింగ్ పెట్టకుండా ముందు నిధులు ఖర్చుచేసి ఆ బిల్లులను ఆమోదింప చేసుకునేందుకు కలెక్టర్ దృష్టికి ఫైల్‌లు తీసుకెళ్లినట్లు సమాచారం. ఈ లోపాలను గుర్తించిన కలెక్టర్ సదరు అధికారిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలిసింది. దాదాపు 16 మంది ఆరోగ్యశ్రీ సిబ్బందికి జీతాలు చెల్లించేందుకు నిధులు లేవని చెప్పిన ఉన్నతాధికారులు మరి ఇష్టారీతిన ఖర్చులు చేసేందుకు ఎక్కడి నుంచి వచ్చాయనే దానిపై విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. జీతాలు చెల్లింపుపై ఎమ్మెల్యే వెంకట రమణారెడ్డి, కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ దృష్టికి సిబ్బంది తీసుకెళ్లడంతో ఆసుపత్రిలో నిధుల గోల్‌మాల్ విషయంపై చర్చ జరిగినా ఇష్టారీతిన బిల్లులు తీసుకుని వెళ్లడంతో నిబంధనలు అతిక్రమించిన విషయం బయటపడింది.

నిబంధనలకు విరుద్ధంగా పోస్టులకు అనర్హుల నియామకం

ఆసుపత్రిలోని వైద్యులు, సిబ్బంది పనితీరు ఇతర సిబ్బంది హాజరు తదితర అంశాలపై ఆసుపత్రి సూపరింటెండెంట్ పర్యవేక్షణ చేయాల్సి ఉంటుంది. సూపరింటెండెంట్‌కు సహాయంగా ఆర్ఎంఓ (రెసిడెన్సి మెడికల్ ఆఫీసర్)లు ఉంటారు. ఇందులో ఆర్ఎంవో పోస్టుకు సూపరింటెండెంట్ తర్వాత ఆ పోస్టుకు ఉన్న అధికారాలు ఉంటాయి. ఈ పోస్టును సీనియర్ సివిల్ సర్జన్‌కు ఇవ్వాల్సి ఉంటుంది. కానీ ఆ పోస్టుకు ఓ ఎంబీబీఎస్ వైద్యుడిని ఆర్ఎంవోగా నియమించారు. అసలు ఆ వైద్యుడి ప్రొబిషన్ పీరియడ్ సైతం పూర్తికాలేదని తెలుస్తోంది. పైగా సదరు వైద్యాధికారి ఆరోగ్యశ్రీకి సంబంధించి గతంలో అనుభవజ్ఞుడని నిజామాబాద్‌లో చేసిన లీలలు కామారెడ్డిలో కూడా అప్లయ్ చేద్దామని ప్రయోగాలు మొదలు పెట్టినట్లు తెలుస్తోంది. అతని లీలలతోనే ఆరోగ్యశ్రీలోని సిబ్బందికి జీతాలు ఇవ్వకుండా పొమ్మనకుండా పొగ పెట్టడం లాంటివి చేస్తున్నారనే విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ఇప్పటికే 16 మంది సిబ్బందికి గత ఐదు నెలలుగా జీతాలు ఇవ్వకుండా నానా ఇబ్బందులకు గురి చేయడంతో అందులో 8 మంది ఆరోగ్యశ్రీ నుంచి వెళ్లిపోయారని మిగిలిన 8 మంది అదే ఉద్యోగాన్ని నమ్ముకుని పని చేస్తున్నారు. ఎప్పటికైనా జీతాలు రాకపోతాయా అని అప్పులు చేసి కుటుంబాన్ని పోషించుకుంటున్నారు. ఇలా వెళ్లిపోవడం లేదని గతంలో వారు పని చేస్తున్న విభాగాల్లో కాకుండా వేరే విభాగాలకు మారుస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. ఇదేమని అడిగితే ఉంటే ఉండండి లేకపోతే లేదు. ఆసుపత్రిలో నిధుల లేమి ఉంది జీతాలు ఇవ్వడం కుదరదు అంటూ పేర్కొంటుండడంతో సిబ్బంది చేసేదేమి లేక ఎమ్మెల్యే, కలెక్టర్‌ను కలిసి తమ గోడును వెళ్లబోసుకున్నట్లు తెలుస్తోంది. ఇక మరో పోస్టు అడిషనల్ సూపరింటెండెంట్ పోస్టుకు సైతం మరో కాంట్రాక్ట్ ఉద్యోగిని నియమించారు. అసలు ఈ పోస్టుకు సైతం సీనియర్ రెగ్యులర్ వైద్యులు మాత్రమే అర్హులుగా ఉంటారు. ఈ పోస్టును తమకు నచ్చిన విధంగా నిబంధనలకు విరుద్ధంగా కేటాయించారు.

ఇష్టారీతిన వైద్యుల ప్రవర్తన

మెడికల్ కళాశాల అనుబంధంగా ఉన్న జీజీహెచ్ ఆసుపత్రిలో ఎన్ఎంసీ నిబంధనల ప్రకారం వైద్య సిబ్బంది ఉండాల్సి ఉంటుంది. అందులో కొద్ది మొత్తంలో వైద్య సిబ్బంది కొరత ఉన్నప్పటికీ ఉన్నవారైనా కరెక్ట్ సమయపాలన పాటిస్తున్నారా అంటే అదీ లేదు. గతంలో ఫింగర్ ప్రింట్ హాజరు ఉండగా కొందరు వైద్యులు ఆ హాజరులో మాయ చేసి ఇతర సిబ్బందితో వేసేలా టక్కు టమారా విద్యలు ప్రదర్శించినట్లు తెలుస్తోంది. కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ గత కొన్ని నెలల కిందట ఆసుపత్రిని తనిఖీ చేశారు. ఈ సమయంలో ఆసుపత్రిలో కూటమి కట్టి తన పని కంటే ఇతర వ్యవహారాల్లో తలదూర్చే వైద్యుడు ఒకరు ఆ రోజు హాజరుకాకున్నా 9.05 నిమిషాలకు హాజరైనట్లు ఉంది. కలెక్టర్ వైద్యుల హాజరును పరిశీలించేందుకు స్థానిక సంస్థల కలెక్టర్‌ను అక్కడే కూర్చో పెట్టినా సదరు వైద్యుడు కంటికి కనిపించలేదు కానీ

(మిగతా 8వ పేజీలో)



చుక్కాపూర్ ఆలయంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే వెంకట రమణారెడ్డి

చుక్కాపూర్ ఆలయంలో ఎమ్మెల్యే పూజలు

మాచారెడ్డి, జూన్ 28(ఆంధ్రజ్యోతి): మండలంలోని చుక్కాపూర్ లక్ష్మీనర్సింహస్వామి ఆలయాన్ని కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణారెడ్డి శనివారం సందర్శించి స్వామి వారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వామి వారి రథం పెట్టడానికి రథశాలను నిర్మిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం ఆలయ కమిటీ చైర్మన్ కమలాకర్‌రెడ్డి ఎమ్మెల్యేను సన్మానించి స్వామి వారి ప్రసాదాన్ని, చిత్రపటాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది, నాయకులు పాల్గొన్నారు.

గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభం

మండలంలోని మాచారెడ్డి, చుక్కాపూర్, ఎల్లంపేట, సోమారంపేట్, గజ్యానాయక్ తండాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలను ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణారెడ్డి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా తాను ఆయా గ్రామాల్లోని పలు కుల సంఘాలకు ఇచ్చిన హామీ మేరకు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బూస సురేష్, నాయకులు వెంకట్‌రెడ్డి, నర్సింలు, ప్రవీణ్, భరత్, కిష్టాగౌడ్, కళ్యాణ్, రవి, తదితరులు పాల్గొన్నారు.



ఎలుగుబంటి సంచరిస్తున్న ప్రాంతాన్ని పరిశీలిస్తున్న అధికారులు

సోమిర్యఘడ్ తండాలో ఎలుగుబంటి సంచారం

ఎల్లారెడ్డి, జూన్ 28 (ఆంధ్రజ్యోతి): ఎల్లారెడ్డి మండలంలోని సోమీర్య ఘడ్ తండా గ్రామ సమీపంలోని గత రెండు రోజులుగా ఎలుగుబంటి సంచరిస్తుందని గ్రామస్థులు చూసి భయాందోళనకు గురి అవుతున్నారు. గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం.. గత రెండు రోజులుగా ఎలుగుబంటి గ్రామ సమీపంలో తిరుగుతుందని గ్రామస్థులు అటవీ శాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లగా శనివారం మధ్యాహ్నం అటవీశాఖ అధికారులు ఎలుగుబంటి సంచరిస్తున్న ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ సమీపంలోకి రాకుండా బోన్లు ఏర్పాటు చేస్తామని గ్రామస్థులకు తెలిపి ధైర్యం కల్పించారు.

విత్తన ఉత్పత్తి క్షేత్ర భూముల సర్వే

నిజాంసాగర్, జూన్ 28 (ఆంధ్రజ్యోతి): మండలంలోని బొప్పాస్ పల్లి గ్రామంలో గల విత్తనోత్పత్తి భూముల సర్వేని శనివారం రెవెన్యూ అధికారులు చేపట్టారు. రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ వెంకటస్వామి సర్వేయర్‌తో కలిసి భూముల సర్వే నిర్వహించారు. దీనితో సంబంధిత వ్యవసాయ శాఖ అధికారులు తమ భూములకు హద్దులను పాతుకున్నారు.

మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం అందించాలి



విద్యార్థులకు గణితాన్ని బోధిస్తున్న కలెక్టర్

- తరగతి గదిలో బోధించిన కలెక్టర్
- మ్యాథ్స్ సబ్జెక్ట్‌లోని పలు అంశాలపై పిల్లలకు అవగాహన
- ప్రతీ విద్యార్థి శ్రద్ధతో పాఠాలు వినాలి
- కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్

కామారెడ్డి టౌన్, జూన్ 28(ఆంధ్రజ్యోతి): పాఠశాలల్లో విద్యార్థులకు మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం అందించాలని జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ ఉపాధ్యాయులను ఆదేశించారు. శనివారం కామారెడ్డి మండలం చిన్నమల్లారెడ్డి జడ్పీహెచ్ఎస్ పాఠశాలను సందర్శించి పాఠశాలలో తరగతి గదులను పరిశీలించారు. విద్యార్థులకు గణిత సబ్జెక్ట్‌ను కొద్దిసేపు బోధించి వారికి సూత్రాలు, ప్రైమ్ నెంబర్‌లపై అవగాహన కల్పించారు. పదో తరగతి పరీక్షలలో 100 శాతం ఉత్తీర్ణత సాధించేలా ప్రతీ విద్యార్థి ప్రత్యేక దృష్టి సారించి కష్టపడి చదవాలని సూచించారు. పాఠశాల మైదానం పరిశీలించి శారీరకంగా, మానసికంగా, ఆరోగ్యంగా ఎదిగేందుకు చదువుతో పాటు ప్రతీ విద్యార్థి క్రీడల్లో తప్పక పాల్గొనాలని తెలిపారు. ఉపాధ్యాయులు, ఇతర సిబ్బంది సమయపాలన పాటిస్తూ విధులకు హాజరు కావాలని సూచించారు. మెనూ ప్రకారం విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందించాలని, అలాగే సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా పాఠశాల పరిసర ప్రాంతాలను, టాయిలెట్‌లను కూడా శుభ్రంగా ఉంచాలని తెలిపారు. అలాగే పాఠశాలలోని అందరు విద్యార్థులు స్కూల్ యూనిఫాం ధరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీఈవో రాజు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జూనియర్ కళాశాలలో సదుపాయాలకు నిధుల విడుదల

ఇంటర్ నోడల్ అధికారి షేక్ సలాం

కామారెడ్డిటౌన్, జూన్ 28(ఆంధ్రజ్యోతి): కామారెడ్డి జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సదుపాయాలకు రాష్ట్ర ప్రభుత్వం రూ.3 కోట్ల 23 లక్షల 50వేల నిధులను విడుదల చేసినట్లు ఇంటర్ నోడల్ అధికారి షేక్ సలాం తెలిపారు. జిల్లాలో 20 కళాశాలలు ఉండగా ఇందులో పాత 16 కళాశాలలకు నిధులు విడుదల అయ్యాయని తెలిపారు. కామారెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాలకు రూ.15 లక్షలు, సదాశివనగర్ కళాశాలకు రూ.16 లక్షలు, భిక్కనూరు కళాశాలకు రూ.20 లక్షలు, బిచ్కుంద కళాశాలకు రూ.43 లక్షలు, జుక్కల్ కళాశాలకు రూ.21 లక్షలు, ఎల్లారెడ్డి కళాశాలకు రూ.27 లక్షలు, బాన్సువాడ బాయ్స్ కళాశాలకు రూ.16లక్షల 50 వేలు, పిట్లం కళాశాలకు రూ.21 లక్షలు, బాన్సువాడ గర్ల్స్ కళాశాలకు రూ.6 లక్షలు, దోమకొండ కళాశాలకు రూ.21 లక్షలు, గాంధారి కళాశాలకు రూ.22 లక్షలు, మాచారెడ్డి కళాశాలకు రూ.22 లక్షలు, తాడ్వాయి కళాశాలకు రూ.10 లక్షల 50 వేలు, రామారెడ్డి కళాశాలకు రూ.13 లక్షల, మద్నూర్ కళాశాలకు రూ.36 లక్షల 50 వేలు, లింగంపేట కళాశాలకు రూ.18 లక్షలు కేటాయింపులు జరిగాయని తెలిపారు. ఎలక్ట్రిక్, వాటర్ సప్లయ్, ఫర్నిచర్ తదితర రిపేర్‌లకు ఈ నిధులను వెచ్చించనున్నట్లు తెలిపారు. అలాగే ప్రతీ కళాశాలకు రూ.10 వేల చొప్పున బోధన సామగ్రి తీసుకునేందుకు నిధులు విడుదల చేశారన్నారు. ప్రస్తుతం మొదటి సంవత్సరంలో 2,584 మంది విద్యార్థులు చేరారని జూలై 31 వరకు అడ్మిషన్ల ప్రక్రియ సాగుతుందని తెలిపారు.

విద్యుత్ సమస్యలు ఉంటే..

తక్షణమే అధికారులకు తెలియజేయాలి

కామారెడ్డి టౌన్, జూన్ 28(ఆంధ్రజ్యోతి): జిల్లాలో విద్యుత్ సమస్యలు ఉంటే తక్షణమే స్థానికంగా ఉన్న సెక్షన్ ఆఫీసర్ లేదా గ్రామస్థాయిలో ఉండే లైన్‌మన్‌కు తెలియజేయాలని ఎస్ఈ శ్రవణ్‌కుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రైతులు వారి పరిధిలో వదులుగా ఉన్న తక్కువ ఎత్తులో ఉన్న విద్యుత్ తీగలు, ట్రాన్స్‌ఫార్మర్‌ల గద్దెలు, వంగిన స్తంభాలు, లైన్ క్రాసింగ్ తదితర ప్రమాదకరమైన వాటిని గమనించిన వెంటనే తెలియ జేయాలన్నారు. భారీ వర్షాలు, గాలి దుమారాల వల్ల విద్యుత్ తీగలు తెగిపడితే స్తంభాలను ముట్టుకోకూడదని తెలిపారు. వినియోగదారులు గృహాల్లో నాణ్యమైన వైరింగ్ వాడాలని, రైతులు స్విచ్ బోర్డు/మోటార్ స్టార్టర్‌ల దగ్గర భద్రత ప్రమాణాలు పాటించాలని కోరారు. రైతులు, వినియోగదారులు స్వయంగా కరెంటు పనులను సొంతంగా చేసుకోకూడదని తెలిపారు. ఎటువంటి విద్యుత్ సమస్య తలెత్తిన టీజీఎన్‌పీడీసీఎల్ టోల్ ఫ్రీ నెంబర్ 1912కు సంప్రదించాలని తెలిపారు.

సీసీ రోడ్డు నిర్మాణ పనుల ప్రారంభం



సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న దృశ్యం

ఎల్లారెడ్డి, జూన్ 28 (ఆంధ్రజ్యోతి): ఎల్లారెడ్డి మున్సిపాలిటీ పరిధిలోని దేవునిపల్లిలో శనివారం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎన్ఎస్‌యూఐ మండల అధ్యక్షుడు సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొంతకాలంగా కాలనీవాసులు రోడ్లు లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు కృషితో సీసీ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేశారని అన్నారు. రోడ్డు నిర్మాణ పనులను నాణ్యతతో నిర్మించాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ గోవింద్, నాయకులు అశమొల్ల సాయిబాబా, దుంపల శంకర్, ఎన్ఎస్‌యుఐ మండల అధ్యక్షుడు నాగం శ్రీనివాస్, కంచం సిద్ధిరాములు, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే వేటు తప్పదు

- మరో అవకాశం కూడా కల్పించం
- ఫిర్యాదుదారుడికి తక్షణమే సేవలు అందించాలి
- ఇసుక అక్రమ రవాణాపై ఉక్కుపాదం
- రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు
- డ్రంకెన్ డ్రైవ్‌లో దొరికితే వాహనదారుడి లైసెన్స్ రద్దు అయ్యేలా చర్యలు
- 'ఆంధ్రజ్యోతి' ఇంటర్వ్యూలో ఎస్పీ రాజేష్‌చంద్ర



రాజేష్‌చంద్ర, ఎస్పీ

కామారెడ్డి, జూన్ 28(ఆంధ్రజ్యోతి): పోలీసు శాఖలోని అధికారులు, సిబ్బంది విధుల పట్ల నిర్లక్ష్యం వహించే వారిపై శాఖాపరమైన విచారణ చేపట్టి చర్యలు తీసుకుంటామని మరో అవకాశం కల్పించకుండా వేటు తప్పదని ఎస్పీ రాజేష్‌చంద్ర అన్నారు. సమస్యల పరిష్కారం కోసం పోలీసుస్టేషన్‌ల మెట్లు ఎక్కే ఫిర్యాదుదారుడికి సేవలు అందించడమే ప్రథమ కర్తవ్యం అన్నారు. నేరాల నియంత్రణ లక్ష్యంగా జిల్లా పోలీసులు విధులు నిర్వహించేలా ప్రత్యేక కార్యాచరణ రూపొందించాం. కేసుల నమోదుతో సరిపెట్టుకోకుండా న్యాయస్థానంలో శిక్షలు ఖరారు అయ్యేలా చేసి బాధితులకు అండగా నిలవాలనే ఉద్దేశ్యంతో పోలీసులు ముందుకు సాగుతున్నారన్నారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాలు ఇంకా తగ్గాల్సి ఉందని అందుకు చర్యలు చేపట్టామన్నారు. డ్రంకెన్ డ్రైవ్‌లో పట్టుబడే వాహనదారుడి లైసెన్స్ రద్దు అయ్యేలా చర్యలు తీసుకుంటామన్నారు. శనివారం 'ఆంధ్రజ్యోతి'కి ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో ఎస్పీ రాజేష్‌చంద్ర మాట్లాడారు.

ఆంధ్రజ్యోతి: విధుల్లో నిర్లక్ష్యంగా ఉండే పోలీసు అధికారులు, సిబ్బందిపై ఎలా వ్యవహరిస్తున్నారు?

ఎస్పీ : జిల్లాలోని పోలీసుశాఖ పరిధిలో హోంగార్డు నుంచి మొదలుకుని డీఎస్పీ స్థాయి వరకు విధుల విషయంలో నిర్లక్ష్యంగా ఉంటే శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. తాను బాధ్యతలు తీసుకున్నప్పటి నుంచి జిల్లాలోని అన్ని పోలీసు స్టేషన్‌లను తనిఖీ చేసి హోంగార్డు, పోలీసు సిబ్బంది, అధికారుల సమస్యలతో పాటు పోలీసుస్టేషన్‌లో ఏర్పాట్లపై, ఫిర్యాదుదారులపై వ్యవహరిస్తున్న తీరును అడిగి తెలుసుకోవడమే కాకుండా క్షేత్రస్థాయిలో పరిశీలించాం. విధుల పట్ల నిర్లక్ష్యంగా ఉండే సిబ్బంది, అధికారులకు మరో అవకాశం ఇవ్వకుండా వారిపై చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇటీవల జిల్లాలో పలువురు సిబ్బంది పోలీసు అధికారులు నిర్లక్ష్యంగా ఉన్నందుకు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సస్పెండ్ చేయడమే కాకుండా ఇతర చోట్లకు బదిలీలు చేశామన్నారు.

ఆంధ్రజ్యోతి: నేరాల నియంత్రణకు ఎలాంటి చర్యలు చేపడుతున్నారు?

ఎస్పీ : ఫిర్యాదుదారుడికి తక్షణమే సేవలు అందించేలా నేరాల నియంత్రణ చేయడమే లక్ష్యంగా జిల్లా పోలీసుశాఖ ప్రత్యేక కార్యాచరణను రూపొందించింది. జిల్లా సరిహద్దుల్లో దొంగతనాలు ఎక్కువగా జరుగుతున్నట్లు గుర్తించాం. వీటి నివారణకు గ్రామస్థాయిలో విజిలెన్స్ సెక్యూరిటీ కౌన్సిల్ ఏర్పాటు చేయాలని నిర్ణయించాం. ఇందులో ఎక్కువగా స్థానిక యువతను భాగస్వామ్యులు అయ్యేలా చూస్తున్నాం. ఈ కమిటీల ఆధ్వర్యంలో గ్రామాల్లో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి దొంగతనాలు, నేరాల నియంత్రణ చేపట్టాలని చూస్తున్నాం. గ్రామాలు, వార్డుల్లో గ్రామపోలీసు అధికారి వ్యవస్థను పునరుద్ధరించాలని నిర్ణయించాం. గతంలో ఈ వ్యవస్థ ఉన్నప్పుడు మంచి ఫలితాలు వచ్చాయి.

ఆంధ్రజ్యోతి: రోడ్డు ప్రమాదాలు తగ్గాయా?

ఎస్పీ : జిల్లాలో ఆశించిన స్థాయిలో ప్రమాదాల నియంత్రణ జరగడం లేదు. జిల్లాలో తాను బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి రోడ్డు ప్రమాదాలపై ప్రత్యేక దృష్టి

(మిగతా 8వ పేజీలో)

మంత్రి వివేక్‌ను కలిసిన మాజీ జడ్పీచైర్మన్



మంత్రి గడ్డం వివేక్‌కును కలిసిన మాజీ జడ్పీచైర్మన్

ఆర్మూర్‌టౌన్, జూన్28 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర గనులు, కార్మిక ఉపాధి కల్పన శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామిని జిల్లా మాజీ చైర్మన్ గంట సదానందం శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన గడ్డం వివేక్‌ను హైదరాబాద్‌లో తన నివాసంలో మాజీ జిల్లాపరిషత్ చైర్మన్ గంట సదానందం కలిసి పూలబొకేను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి వివేక్ తండ్రి వెంకటస్వామితో కలిసి పనిచేసిన విషయాలను మాజీ చైర్మన్ గుర్తుచేశారు.

'తడిపొడి చెత్తను వేర్వేరుగా అందజేయాలి'



తడిపొడి చెత్తపై అవగాహన కల్పిస్తున్న పర్యావరణ ఇంజనీర్

ఆర్మూర్‌టౌన్, జూన్ 28 (ఆంధ్రజ్యోతి): మున్సిపల్ ట్రాక్టర్‌కు ప్రజలు తడిపొడి చెత్తను వేర్వేరుగా అందజేయాలని మున్సిపల్ పర్యావరణ ఇంజనీర్ పూర్ణమౌళి తెలిపారు. శనివారం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన వందరోజుల కార్యచరణ ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా 25, 36వ వార్డులలో ఇంటింటికి తిరుగుతూ సింగిల్ యూస్ ప్లాస్టిక్‌ను వాడవద్దని సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్త వహిం చాలని ప్రజలకు సూచించారు. అనంతరం తడిపొడి చెత్తపై అవగా హన కల్పించారు. కార్యక్రమంలో మాజీకౌన్సిలర్ బారడ్ రమేష్, వార్డు ఆఫీసర్‌లు జయలక్ష్మీ, సింధూజ, సానిటరీ జవాన్లు నర్సయ్య, మెప్మా ఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.

గోవింద్‌పేట్‌లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల పరిశీలన



ఇందిరమ్మ ఇళ్లను పరిశీలిస్తున్న ఎంపీడీవో

ఆర్మూర్ రూరల్, జూన్28 (ఆంధ్రజ్యోతి): ఆర్మూర్ మండలం గోవింద్‌పేట్‌లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను శనివారం ఎంపీడీవో బ్రహ్మానందం పరిశీలించారు. గ్రామంలో 42 ఇళ్లు మంజూరు కాగా 17 మంది లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో బ్రహ్మానందం మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్లు మంజూరైన లబ్ధిదారులు వెంటనే పనులు ప్రారంభించాలని సూచించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సుకన్య, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

పచ్చలనడ్కుడ కోదండ రామాలయంలో ప్రత్యేక పూజలు



పూజలు నిర్వహిస్తున్న వీడీసీ సభ్యులు

వేల్పూర్, జూన్28 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పచ్చల నడ్కుడ గ్రామంలోని కోదండ రామాలయంలో గ్రామాభివృద్ధి కమిటీ, ఆలయ కమిటీల ఆధ్వర్యంలో శనివారం ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా రామాలయ కమిటీ చైర్మన్, గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు మాట్లాడుతూ ప్రతీ శనివారం కోదండ రామాలయంలో సీతారామ, లక్ష్మణులకు ప్రత్యేకపూజలు నిర్వహించారన్నారు. అందులో భాగంగానే శనివారం పురోహితుడు ప్రభాకర్ శర్మ మంత్రోచ్ఛరణల మధ్య అభిషేకం, అర్చన ప్రత్యేకపూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులకోసం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఇందుకు సహకరించిన దాతలకు వీడీసీ, రామాలయ కమిటీ తరఫున కృతజ్ఞతలు తెలిపారు.

ప్రమాద బీమా చెక్కు పంపిణీ

వర్ని, జూన్ 28 (ఆంధ్రజ్యోతి): వర్ని మండలం జాకోర గ్రామంలో శనివారం బీఆర్ఎస్ నాయకులు ప్రమాద బీమా చెక్కును అందజేశారు. గ్రామానికి చెందిన ఎండుగుల దత్తు ప్రమాదవశాత్తు మరణించడంతో ఆయన భార్య లక్ష్మికి రూ.రెండు లక్షల బీమా చెక్కును కామారెడ్డి బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ముజిబుద్దీన్ చెక్కును అందజేశారు. బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటుందని ఆయన భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో బాన్సువాడ మున్సిపల్ వైస్‌చైర్మన్ జుబేర్, వర్ని మండల కో-ఆప్షన్ సభ్యులు ఎజాజ్, కౌన్సిలర్, నాయకులు హఫీజ్‌బేగ్, లక్ష్మి నారాయణ, గైని లక్ష్మణ్, ఆనంద్‌గౌడ్, ప్రవీణ్ యాదవ్, ఉస్మాన్, మధు, మహేందర్ రెడ్డి, సంతోష్, సతీష్ పాల్గొన్నారు.

విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి

బోధన్‌రూరల్,జూన్28(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాల్లో రాణించాలని మాజీ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సంజీవ్ రెడ్డి అన్నారు. శనివారం బోధన్ మండలంలోని ఏరాజ్‌పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని, విద్యార్థులకు ఆయన ఉచితంగా నోట్ పుస్తకాలతో పాటు నిత్యవసర వస్తువులు అందజేశారు. పేద విద్యార్థుల ఉన్నత అభివృద్ధి కోసం ప్రభుత్వం అనేక విధాలుగా కృషిచేస్తుందని కొనియాడారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాల్లో రాణించాలన్నారు. ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలకు అన్నిసౌకర్యాలు కల్పిస్తుందని, తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి నాగయ్య, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వసంత్ రెడ్డి, తాజా మాజీ సర్పంచ్ కృష్ణారెడ్డి, మాజీ ఎంపీటీసీ వెంకటేశం, న్యాయవాది గంగారెడ్డి, పాషా, రాంచందర్, నరేందర్ గౌడ్, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు నోట్‌పుస్తకాలు అందజేస్తున్న దృశ్యం

ఇందిరమ్మ లబ్ధిదారులకు రుణాలు

● ఐకేపీ ఏపీఎం



మాట్లాడుతున్న ఐకేపీ ఏపీఎం కుంట గంగారెడ్డి

కమ్మర్‌పల్లి, జూన్ 28 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వం మహిళా సంఘాల ద్వారా 50 వేల నుంచి లక్షరూపాయల వరకు రుణసదుపాయాలు కల్పించే వెసులుబాటు కల్పించిందని కమ్మర్‌పల్లి మండల ఐకేపీ ఏపీఎం కుంట గంగారెడ్డి అన్నారు. శనివారం మండల ఐకేపీ కార్యాలయంలో మండల సమాఖ్య సమావేశంలో మాట్లాడుతూ నిబంధనల ప్రకారం ఇందిరమ్మ ఇల్లు మంజూరైన సంఘ సభ్యురాలికి రుణం మంజూరు చేస్తామని, ఈ రుణాన్ని నిర్ణీత సమయానికి తిరిగి చెల్లించాల్సి ఉంటుందన్నారు. బ్యాంక్ లింకేజి సామాజిక పెట్టుబడి, స్త్రీనిధి కింద లభ్యత ఆధారంగా రుణం అందజేస్తామన్నారు. ఇప్పటివరకు మండలంలోని 116 మంది లబ్ధిదారులకు ఇట్టి రుణాలు అందజేశామన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు రుణం అవసరమైతే స్థానిక గ్రామసమాఖ్యను సంప్రదించాలని సూచించారు. వర్షాకాలంవ్యాపిచే సీజనల్ వ్యాధులు ప్రబలకుండా గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు చేపట్టాని సూచించారు. సమావేశంలో మండల మాఖ్య అధ్యక్షురాలు కమల, కార్యదర్శి వాసవి, కోశాధికారి రోజారాణి, ఉపాధ్యక్షురాలు లక్ష్మీ, సహాయ కార్యదర్శి మౌనిక, ఐకేపీ సిబ్బంది వర్సం శ్రీనివాస్, నవీన్ కుమార్, భాగ్యలక్ష్మీ, పీర్య ధనలక్ష్మీ, అనసూఐయ, సత్తెమ్మ, 29 గ్రామసమాఖ్య సభ్యులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాలిటెక్నిక్‌లో పీవీ జయంతి



ఆర్మూర్‌లో నివాళులు అర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు



నివాళి అర్పిస్తున్న విద్యార్థులు

నందిపేట, జూన్ 28 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో శనివారం దేశ మాజీ ప్రధానమంత్రి పీవీ నరసింహ రావు జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూల మాల వేసి నివాళి అర్పించారు. అనంతరం విద్యార్థులు వందనం చేశారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ భారతరత్న, బహుభాషా కోవిదుడు పీవీ నరసింహారావు చేపట్టిన ఆర్థిక సంస్కరణలు, అభివృద్ధి గురించి వివరించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.రాజ్‌కుమా ర్, పరిపాలన అధికారి తులసిరాం, జాతీయ సేవా పథకం ప్రోగ్రాం ఆఫీసర్ లక్ష్మణ్ శాస్త్రి, విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

ఆర్మూర్ రూరల్ : ఆర్మూర్ పట్టణం లోని చెవిటి, మూగ పాఠ శాలలో శనివారం భారత మాజీప్రధాని పీవీ నర్సింహారావు జయంతిని పురస్కరించుకుని విద్యార్థులకు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కే.వినోద్‌రెడ్డి పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పిన్సిపాల్ శాంతమూర్తి, గంగాదేవి యూత్ సభ్యులు ఉమారెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఆర్మూర్ పట్టణం లోని మార్కెట్‌యార్డ్‌లో శనివారం మాజీ ప్రధాని పీవీ నర్సింహారావు జయంతిని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పీవీ నర్సింహారావు చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ సాయిబాబా గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పండిత్ పవన్, రవికాంత్‌రెడ్డి, మాజీద్, రేగుల సత్యనారాణ, మూగప్రభాకర్, దొండిరమణ పాల్గొన్నారు.



పండ్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

నందిపేట హైస్కూల్‌కు పూర్వవిద్యార్థుల విరాళం



సామగ్రిని అందజేస్తున్న పూర్వవిద్యార్థులు

నందిపేట, జూన్ 28 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హైస్కూల్‌కు శనివారం 1979-80, 1984-85 విద్యా సంవత్సరానికి చెందిన పూర్వవిద్యార్థులు ఉల్లిసుధాకర్ గౌడ్, ఉల్లి సరోజ దంపతులు రూ.లక్ష విలువ చేసే ఏడు మ్యాగ్నెటిక్ డిజిటల్ గ్రీన్‌బోర్డులు ఏడుతరగతులకు విరాళంగా అందజేశారు. అంతేకాకుండా అహుజా మ్యూజిక్‌సౌండ్ సిస్టమ్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మంజూలకు అందజేశారు. ఈ సందర్భంగా పూర్వవిద్యార్థి ఉల్లిసుధాకర్ గౌడ్ మాట్లాడుతూ విద్యాబుద్ధులు నేర్పిన పాఠశాల వలన ఉన్నతమైన స్థానంలో ఉన్నానని పేర్కొన్నారు. చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుచేశారు. తాను చదువు కున్న పాఠశాలకు ఎంత చేసినా తక్కువేనని సుధాకర్ గౌడ్ అన్నారు. కార్యక్రమంలో పూర్వవిద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

బురదమయమైన రోడ్డును పరిశీలించిన అధికారులు

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

బోధన్‌రూరల్,జూన్28(ఆంధ్రజ్యోతి): ఆంధ్రజ్యోతి దినపత్రికలో శనివారం రోడ్డంతా.. బురద.. బురద అనే కథనానికి బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, సబ్‌కలెక్టర్ వికాస్ మహతోలు స్పందించారు. ఎమ్మెల్యే, సబ్ కలెక్టర్ ఆదేశానుసారం మున్సిపల్ డీఈ యోగేష్, మున్సిపల్ అధికారులు బురదమయమైన రోడ్డును పరిశీలించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు, అంగన్‌వాడీ టీచర్లు, యూపీపీఎస్ ఉర్దూ మీడియం ఉపాధ్యాయులు రజియా బేగంతో మాట్లాడారు. ఆదివారం మొరం రోడ్డు వేసి సమస్యను పరిష్కరిస్తామని ఈ సందర్భంగా కాలనీవాసులతో పాటు వారికి హామీ ఇచ్చారు. ఆంధ్రజ్యోతి కథనానికి కాలనీవాసులు, అంగన్‌వాడీ టీచర్లు, ప్రభుత్వ ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలిపారు.

రోడ్డుపైనే మేకల క్రయ, విక్రయాలు



రోడ్డుపైనే మేకల క్రయ, విక్రయాలు నిర్వహిస్తున్న దృశ్యం

నవీపేట, జూన్ 28 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని నెహ్రూరా రోడ్డుపై మేకల క్రయ, విక్రయాలు నిర్వహిస్తుండడంతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. మండల కేంద్రంలో ప్రతిశనివారం నిర్వహించే మేకల సంతలో స్థలం సరిపోక పోవడంతో పలువురు వ్యాపారులు మేకల క్రయ, విక్రయాలను రోడ్డుపై నిర్వహిస్తున్నారు. స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లడానికి ఇదే ప్రధానరహదారి. పలుమార్లు ఆసుపత్రికి వెళ్లే అంబులెన్స్ సైతం శనివారం ట్రాఫిక్‌లో చిక్కుకున్న సందర్భాలున్నాయి. దీనికి తోడు మేకల కోసం తెచ్చిన వాహనాలు సైతం రోడ్డుపైనే నిలిపి ఉంచడంతో ట్రాఫిక్‌కు తరుచుగా అంతరాయం కలుగుతుంది. ఈ విషయంలో స్థానిక గ్రామ పంచాయతీ అధికారులు గాని, పోలీసు సిబ్బంది గాని చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. మండల కేంద్రంలో నిర్వహిస్తున్న మేకల సంతను గ్రామ శివారుకు తరలించే ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

మంత్రిని కలిసిన జిల్లా సహకార బ్యాంకు అధ్యక్షుడు



మంత్రిని కలిసిన జిల్లా సహకార బ్యాంకు అధ్యక్షుడు

నిజామాబాద్ ప్రతినిధి, జూన్ 28 (ఆంధ్రజ్యోతి): హైదరాబాద్‌లో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావుని ఉమ్మడి నిజామాబాద్ జిల్లా సహకార బ్యాంకు అధ్యక్షుడు కుంట రమేష్‌రెడ్డి కలిశారు. రైతులకు వానాకాలం పంట పెట్టుబడి సాయంగా రైతు భరోసా అందించినందుకుగాను మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ఉమ్మడిజిల్లాలో గల యూరియా విషయం మంత్రి దృష్టికి తీసుకెళ్లగా త్వరలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారన్నారు.

ప్రభుత్వ పాఠశాల వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలి

● మండల విద్యాశాఖ అధికారి నాగయ్య



సమావేశంలో మాట్లాడుతున్న విద్యాధికారి

బోధన్‌రూరల్,జూన్ 28(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనం, విద్యార్థుల దుస్తులు, నోట్ పుస్తకాలు, పాఠ్య పుస్తకాల వివరాలు ఉదయం 11గంటలకల్లా ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని బోధన్ మండల విద్యాశాఖ అధికారి నాగయ్య అన్నారు. శనివారం బోధన్ మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో ఏఎంసీ హైస్కూల్ జేసీలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానోపాధ్యాయులు ప్రతిరోజు విధిగా విద్యార్థుల హజరును ఎఫ్ఆర్‌సీ యాప్ నందుకు నమోదు చేయాలని, మధ్యాహ్న భోజనానికి సంబంధించిన వివరాలు ఉదయం 11గంటల వరకు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలన్నారు. ప్రధానోపాధ్యాయులకు పాఠశాలల వారీగా సమావేశం నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు నగేష్, సీఆర్పీలు విజయ్, బాబు, యూసుఫ్, విజయ, రేఖ, శివానంద్, దేవానంద్, ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

పడిగెలలో నోట్‌పుస్తకాల పంపిణీ



నోట్‌బుక్స్ అందజేస్తున్న లయన్స్ క్లబ్ ఆఫ్ ఆర్మూర్ అధ్యక్షుడు

వేల్పూర్, జూన్28 (ఆంధ్రజ్యోతి): వేల్పూర్ మండలం పడిగెల గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో లయన్స్‌క్లబ్ ఆఫ్ ఆర్మూర్ నవనాథపురం ఆధ్వర్యంలో శనివారం విద్యార్థులకు డిక్షనరీలు, నోట్‌పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లయన్స్‌క్లబ్ ఆఫ్ ఆర్మూర్ నవనాథపురం అధ్యక్షుడు చెరుకు పృథ్వీరాజ్ మాట్లాడుతూ భవిష్యత్తులో విద్యాభివృద్ధి కోసం మరిన్ని సేవలు తమ క్లబ్‌ద్వారా అందిస్తామన్నారు. విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదలతో చదివి మంచి ర్యాంకులు సాధిం చాలని సూచించారు. కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ ఆఫ్ ఆర్మూర్ నవనాథ పురం అధ్యక్షుడు పృథ్వీరాజ్, కోశాధికారి నారాయణగౌడ్, ప్రముఖులు మీసాల సురేష్‌కుమార్, పుణ్యరాజ్, ప్రధానోపాధ్యాయులు రామ్‌చందర్, ఉపాధ్యాయులు జలందర్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పాలనలో ప్రాథమిక సహకార సంఘాలు నిర్వీర్యం

● బాల్కొండ నియోజక వర్గ ఇన్‌చార్జ్ ముత్యాల సునీల్‌కుమార్



సమావేశంలో మాట్లాడుతున్న ముత్యాల సునీల్‌కుమార్

మోర్తాడ్, జూన్28 (ఆంధ్రజ్యోతి): గత ప్రభుత్వపాలనలో బాల్కొండ నియోజకవర్గంలోని ప్రాథమిక సహకార సంఘాలు నిర్వీర్యమయ్యాయని, అందుకు ఎమ్మెల్యే ప్రశాంత్‌రెడ్డి బాధ్యత వహించాలని బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి ముత్యాల సునీల్‌కుమార్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ప్రజా నిలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వంలో రైతుల నుంచి కడ్తాపేరుతో దోపిడీచేసి పంచుకున్నారని ఆరోపించారు. నియోజకవర్గంలోని సొసైటీలో సహకార బ్యాంకుకు పెద్దమొత్తంలో బకాయిలున్నాయని ఎమ్మెల్యే ప్రశాంత్‌రెడ్డి కట్టించాలన్నారు. జిల్లాలో రైతులకు ఎరువులు సరఫరా చేసేందుకు సిద్ధంగా ఉందని, 13 వేల టన్నుల యూరియా జిల్లాలోని గోదాముల్లో నిల్వఉన్నాయని ఆయన వివరించారు. సమావేశంలో మార్కెట్ కమిటీ చైర్మన్ నర్సయ్య, మోర్తాడ్, కమ్మర్‌పల్లి, ఏర్గట్ల మండలాల పార్టీ అధ్యక్షుడు ముత్యాల రాములు, సోమదేవారెడ్డి, సుంకెటరవి, మాజీ ఎంపీపీ కన్నె సురేందర్, గిర్మాజీ గంగాధర్, సంతోష్, మహిపాల్, అనిల్‌కుమార్ పాల్గొన్నారు.

'యూరియా వదంతులు నమ్మవద్దు'



మాట్లాడుతున్న అధికారి

మోస్రా, జూన్ 28 (ఆంధ్రజ్యోతి): యూరియా కొరత వదంతులు నమ్మవద్దని చందూర్, మోస్రా మండల వ్యవసాయ శాఖ అధికారి ఎం.రాజశేఖర్ అన్నారు. మండలంలోని వివిధ ప్రాథమిక సహకార సంఘం గోడౌన్‌లను అధికారి తనిఖీ చేశారు. రైతులకి అవసరం అయినంత యూరియా సరఫరా ఉందన్నారు. యూరియా కొరత అనే పుకార్లను నమ్మవద్దు అని చందూర్, మోస్రా మండల వ్యవసాయ శాఖ అధికారి ఎం.రాజశేఖర్ పేర్కొన్నారు. అలాగే రైతులతో మాట్లాడి పంట పెరుగుదల ప్రకారం యూరియా కొనుగోలు చేయాలని సూచించారు. అలాగే నానో ఎరువుల ఉపయోగాలు చర్చించారు. భాస్వరం ఎరువును దుక్కి, మొదటి 10 రోజుల్లోనే వాడాలని సూచించారు. కార్యక్రమంలో మోస్రా ఏఈవో సప్తగిరి, చందూర్ ఏఈవో కృష్ణ ఉన్నారు.

ఆశా కార్యకర్తల సమ్మె నోటీసు అందజేత



సమ్మె నోటీసు ఇస్తున్న దృశ్యం

మోస్రా, జూన్ 28 (ఆంధ్రజ్యోతి): జూలై 9న కేంద్ర కార్మిక సంఘాలు తలపెట్టిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో పాల్గొంటున్నామని ఆశాకార్యకర్తలు శనివారం మోస్రా పీహెచ్‌సీలో సీఐటీయూ ఆధ్వర్యంలో సూపర్‌వైజర్ సాయమ్మకు సమ్మె నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా ఆశా యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు స్వప్న మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఆశాకార్యకర్తలకు ఉద్యోగ భద్రత కల్పించి కనీస వేతనం రూ.26 వేలు చెల్లించాలన్నారు. లేబర్‌కోడ్‌లను రద్దుచేసి కార్మిక చట్టాలను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకుడు నన్నేసాబ్, సీఐటీయూ మండల కన్వీనర్ కరుణ, మీనా, నాయకులు రాణి, స్రవంతి, స్వాతి పాల్గొన్నారు.

బెజ్జోరాలో జేసీబీ సీజ్



అధికారులు సీజ్ చేసిన జేసీబీ

భీమ్‌గల్ రూరల్, జూన్28 (ఆంధ్రజ్యోతి): మండలంలోని బెజ్జోరా గ్రామ పంచాయతీ పరిధిలోని సిద్దపల్లి చెరువు నుంచి ఎలాంటి అనుమతి లేకుండా అక్రమంగా మొరం, మట్టిని తరలిస్తున్న జేసీబీని శనివారం సీజ్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించినట్లు రెవెన్యూ అధికారులు తెలిపారు. సీజ్ చేసిన జేసీబీని భూగర్భ గనుల శాఖ అధికారులకు అప్పగిస్తామన్నారు. గ్రామాల్లో నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా ఇసుక, మొరం, నల్ల మట్టి తరలిస్తే వాహనాలను సీజ్‌చేసి యజమానులపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని తహసీల్దార్ హెచ్చరించారు.

దొన్కల్‌లో ఇరువురి మధ్య ఘర్షణ

● చికిత్స పొందుతూ ఒకరి మృతి

మోర్తాడ్, జూన్28 (ఆంధ్రజ్యోతి): మండలంలోని దొన్కల్ గ్రామంలో ఈనెల 26న రాత్రి ఇద్దరి మధ్య జరిగిన గొడవలో ఒకరు మృతిచెందారని ఎస్సై విక్రం తెలిపారు. వివరాలు ఇలా ఉన్నాయి. జిల్లాలోని నందిగుట్టకు చెందిన సేత్‌రెహ్మాన్ (42) నాలుగురోజుల క్రితం దొన్కల్ గ్రామానికి చెందిన పల్లెపురాజు అనే వ్యక్తితో కలిసి పనికివెళ్లాడని భీమ్‌గల్ సీఐ పొన్నం సత్యనారాయణ తెలిపారు. అర్ధరాత్రి 12 నుంచి ఒంటి గంట వరకు పనులు ముగించుకుని కల్లెపు వెంకట్ ఇంట్లో మద్యం సేవిస్తు ఇద్దరి మధ్యగొడవ జరిగిందని, ఆ గొడవలో కల్లెపు రాజు రెహ్మాన్‌ను తల, కాళ్లు, చేతులపై కర్రతో కొట్టడంతో తీవ్రంగా గాయపడి రెహ్మాన్ స్పృహకోల్పోయాడని సీఐ తెలిపారు. శుక్రవారం ఉదయం అల్లెపు ముత్యం అనే వ్యక్తి 108 అంబులెన్స్ ద్వారా గాయపడ్డ రెహ్మాన్‌ను ఆర్మూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్సపొందుతూ మృతిచెందాడని తెలిపారు. మృతుడి సోదరుడు సేత్‌రహిల్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని సీఐ సత్యనారాయణ తెలిపారు.

పోతంగల్ ఆర్‌ఐగా సయ్యద్ హుస్సేన్

కోటగిరి,జూన్28(ఆంధ్రజ్యోతి): పోతంగల్ ఆర్‌ఐగా సయ్యద్ హుస్సేన్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. పోతంతల్ ఆర్ఐ ఇటీవల అనారోగ్యానికి గురయ్యారు. ఆయన స్థానంలో కోటగిరి ఆర్ఐ సయ్యద్ హుస్సేన్‌కు ఇన్‌చార్జి బాధ్యతలు అప్పగించారు.

కల్యాణ లక్ష్మి, షాదీముబారక్ చెక్కుల మంజూరు

నవీపేట, జూన్ 28 (ఆంధ్రజ్యోతి): మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 86మందికి కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు మంజూరయ్యాయని తహసీల్దార్ వెంకట రమణ తెలిపారు. సోమవారం సంబంధిత చెక్కులను బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి చేతుల మీదుగా స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో లబ్ధిదారులకు పంపిణీ చేస్తామని తహసీల్దార్ పేర్కొన్నారు.

'మహాసమ్మేళనానికి తరలిరావాలి'



సమావేశంలో మాట్లాడుతున్న బీజేపీ అధికార ప్రతినిధులు

ఆలూర్, జూన్28 (ఆంధ్రజ్యోతి): ఆలూర్ మండల కేంద్రంలో శనివారం మండల బీజేపీ అధ్యక్షుడు సూర్‌శ్రీకాంత్ ఆధ్వర్యంలో ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధికార ప్రతినిధులు కలిగోట గంగాధర్ మాట్లాడుతూ ఆదివారం నిజామాబాద్ టౌన్‌లో పసుపు బోర్డు ప్రధాన కార్యాలయాన్ని ప్రారంభించడానికి వస్తున్న కేంద్ర హోంశాఖ మంత్రి బహిరంగ సభకు, రైతు మహా సమ్మేళనానికి రైతులు, పార్టీ అభిమానులు తరలిరావాలన్నారు. పసుపురైతుల చిరకాల స్వప్నం ఎంపీ అర్వింద్ నెరవేర్చారన్నారు. రైతు సమ్మేళనానికి భారీ సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఓబీసీ రాష్ట్ర కార్యదర్శి యాదగిరి, మహేష్, రమేష్, నగేష్, పోశెట్టి తదితరులు పాల్గొన్నారు.


మల్లు రవిని కలిసి లేఖను అందజేస్తున్న కొండా మురళి

వారంలోగా వివరణ ఇవ్వాలి

- క్రమశిక్షణ కమిటీ అడిగిన ప్రశ్నలపైనే ఇవ్వండి.. కొండా మురళిని ఆదేశించిన పీసీసీ క్రమశిక్షణ కమిటీ
- 150కి పైగా వాహనాల్లో భారీ అనుచరగణంతో గాంధీభవన్‌కు మురళి
- క్రమశిక్షణ కమిటీకి 6 పేజీల లేఖ.. కడియం సహా ఇతర నేతలపై ఆరోపణలు

హైదరాబాద్, వరంగల్, జూన్ 28(ఆంధ్రజ్యోతి): ఉమ్మడి వరంగల్ జిల్లాలో కాంగ్రెస్ నేతల పరస్పర ఫిర్యాదులపై విచారణ చేపట్టిన టీపీసీసీ క్రమశిక్షణ కమిటీ వారం రోజుల్లో లిఖితపూర్వకంగా వివరణ ఇవ్వాలని మాజీ ఎమ్మెల్సీ కొండా మురళిని ఆదేశించింది. శనివారం గాంధీభవన్‌లో మల్లురవి అధ్యక్షతన టీపీసీసీ క్రమశిక్షణ కమిటీ సమావేశమైంది. ప్రధానంగా వరంగల్ జిల్లాలోని సొంత పార్టీ ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఇతర ముఖ్య నాయకులపై మురళి చేసిన వ్యాఖ్యలపై ఆయన్ను కమిటీ వివరణ కోరింది. అదేరోజు మురళి 150కి పైగా వాహనాల్లో భారీ అనుచరగణంతో గాంధీభవన్‌కు చేరుకొని ఆరుపేజీల లేఖను కమిటీ చైర్మన్ మల్లురవికి అందజేశారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ఎమ్మెల్యేలతో తనకు ఉన్న విభేదాలు, సఖ్యతపై లేఖలో మురళి వివరించారు. ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, రేవూరి ప్రకాశ్ రెడ్డి, నాయిని రాజేందర్ రెడ్డి పార్టీకి తీవ్ర నష్టం కలిగిస్తున్నారని లేఖలో ఆరోపిస్తూ గతంలో వారిపై తాను చేసిన వ్యాఖ్యలను సమర్థించుకున్నారు. అయితే క్రమశిక్షణ కమిటీ అడిగిన అంశాలపైనే తాము వివరణ కోరుతున్నట్లు మురళికి చైర్మన్ మల్లురవి స్పష్టం చేసినట్లు తెలిసింది. జిల్లాకు చెంది న ముఖ్యనాయకులపై చేసిన ఆరోపణలకు వారం రోజుల వ్యవధిలో రాతపూర్వకంగా వివరణ ఇవ్వాల ని మురళిని ఆయన ఆదేశించారు. అనంతరం మల్లురవి మాట్లాడుతూ.. మురళి తాను చెప్పదలచుకున్న అంశాలను లేఖ రూపంలో అందజేశారని వెల్లడించారు. తాము అడిగిన విషయాలపై వారం రోజుల్లో రాతపూర్వకంగా ఆయన వివరణ పంపితే తదుపరి నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. ఎలాంటి ఒత్తిడులకు లొంగే ప్రసక్తి లేదన్నారు.

పార్టీ మారితే విలువలు పాటించాలి: మురళి

బీఆర్ఎస్ ఎమ్మెల్సీగా ఉన్న తాను ఆ పదవికి రాజీనామా చేసిన తర్వాతే కాంగ్రెస్‌లోకి వచ్చానని కొండా మురళి చెప్పారు. కడియం శ్రీహరి కూడా తన మాదిరిగానే బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరారని, అయితే ఆయన తన పదవికి రాజీనామా చేస్తారా? లేదా? అనేది ఆయనే నిర్ణయించుకోవాలన్నారు. పార్టీ మారేటప్పుడు నాయకులు విలువలు పాటించాలని సూచించారు. కడియం పార్టీలోకి వచ్చాకే సమస్యలు మొదలయ్యాయని ఆరోపించారు. కొండా సురేఖకు, సీతక్కకు గ్యాప్ ఏర్పడిందని కడియం ప్రచారం చేశారన్నారు. మంత్రి పొంగులేటి ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్‌చార్జి మంత్రిగా ఉండి, తన సతీమణి కొండా సురేఖపై కక్షసాధింపు చర్యలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. నాయిని రాజేందర్‌రెడ్డిని, ఎమ్మెల్సీ సారయ్యలతో కలిసి పొంగులేటి తమ వరంగల్ తూర్పు నియోకవర్గంలో తిరుగుతున్నారని, అయినప్పటికీ వారికి తాము ఎలాంటి ఇబ్బంది కలిగించలేదని తెలిపారు. రాహుల్‌గాంధీని ప్రధానమంత్రిని చేయటమే తన లక్ష్యమని, సీఎం రేవంత్‌రెడ్డి అంటే అభిమానమని పేర్కొన్నారు.

అభివృద్ధి దైవకార్యం

(మొదటిపేజీ తరువాయి)

మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్‌లతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభ లో రేవంత్ మాట్లాడారు. రాజకీయ అవకాశవాదంతో ప్రభుత్వ కార్యక్రమాలనడ్డుకునే వారిని క్షమించుకుంటు పోదామా? అని రాష్ట్ర ప్రజలను ప్రశ్నించారు. ప్రజలు తీర్పు ఇచ్చి తమకు ఐదేళ్లు పాలించే అవకాశం ఇచ్చారని, ప్రజలెన్నుకున్న ప్రభుత్వాన్ని పనులు చేయకుండా కోర్టులో లిటిగేషన్ వేసి ప్రతిపక్షాలు నగరాభివృద్ధిని అడ్డుకుంటున్నాయని ఆరోపించారు. నాలెడ్జ్ పార్క్, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌కి కొనసాగింపుగా గచ్చిబౌలి స్టేడి యం పక్కన 400 ఎకరాలు అభివృద్ధి చేస్తే మరో 5 లక్ష ల మందికి ఉద్యోగావకాశాలు కల్పించవచ్చని ఆశించామని తెలిపారు. అమెరికా, సింగపూర్, జపాన్, దక్షిణ కొరియాల్లో పర్యటించి దాదాపు రూ.2.25 లక్షల కోట్ల పెట్టుబడులు ఆకర్షించి, సంస్థలను ప్రారంభించేందుకు ప్రయత్నిస్తే పానకంలో పుడకలా అడ్డుకుంటున్నారని చెప్పారు. తాత్కాలికమైన ఈ అవాంతరాలతో ప్రభు త్వం వెనక్కి తగ్గదని, చట్టసభల్లో, న్యాయస్థానాల్లో కొట్లాడి అక్కడే పెద్ద ఎత్తున ఐటీ కంపెనీలు ప్రారంభించి, లక్షల మందికి ఉపాధి కల్పిస్తామని ప్రకటించారు. తమ ప్రభుత్వ ప్రస్తుత ఎజెండా అభివృద్ధేనని, ఎన్నికలప్పుడు తప్ప రాజకీయాలు చేయదలచుకోలేదన్నారు. తెలంగాణ ప్రజలు బీజేపీ వాళ్లు ఏదో బాగు చేస్తారని నమ్మి ఆ పార్టీ నుంచి సగం మంది ఎంపీలను గెలిపిస్తే రాష్ట్రానికి మోదీ మొండి చేయి ఇచ్చారని రేవంత్‌రెడ్డి మండిపడ్డారు. రాష్ట్రానికి ఏం తెచ్చారో గుండెమీద చేయి వేసుకొని ఆలోచించాలని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డిని కోరారు. "విపక్షాల పాలనలోని బెంగళూరు, చెన్నైలకు మెట్రో ప్రాజెక్టులిచ్చారు. ఏపీకి మెట్రో.. గుజరాత్ బుల్లెట్ రైలుకు 2లక్షల కోట్లు ఇచ్చారు. అహ్మదాబాద్‌కు సబర్మతి రివర్ ఫ్రంట్, ఢిల్లీకి యమునా రివర్ ఫ్రంట్, యుపీకిగంగా రివర్ ఫ్రంట్ ఇచ్చారు. తెలంగాణ మూసీ రివర్ ఫ్రంట్ అడిగితే ఇవ్వలేదు. మెట్రో రైల్ ఇవ్వలేదు. రీజనల్ రింగ్ రోడ్డు అటకెక్కింది. ఎందుకీ వివ క్ష?" అని కిషన్‌రెడ్డిని నిలదీశారు. "భేషజాలు లేకుండా నగరాభివృద్ధి కోసం బీజేపీ నేతల వెంట వస్తానని చెప్పా. 35 సార్లు ఢిల్లీకి వచ్చా. మోదీని, అమిత్‌షాను కలిశా. నేను కలవని కేంద్ర మంత్రి లేడు. చేయని విజ్ఞాపన లేదు. రేపు వస్తున్న అమిత్ షాకు ఎయిర్ పోర్టులో స్వాగ తం పలికి మెట్రో, మూసీ రివర్ ఫ్రంట్, రీజనల్ రింగ్ రోడ్డు అడుగుతాం" అన్నారు. "ఈ 3 ఇస్తే హైదరాబాద్ ప్రపంచం తో పోటీ పడుతుం ది. న్యూయార్క్‌లోని వా ళ్లు హైదరాబాద్‌కొ చ్చి నివసిస్తాం, ఫ్యూచర్ సిటీ లో వ్యాపారం చేసుకుంటామంటామనేలా హైదరాబాద్ తయారవుతుం ది. హాలీవుడ్, బాలీవుడ్‌ను తీసుకువస్తాం. మీ వంతు సహకరించండి. మా వైపు లోపముంటే చెప్పండి, సరిదిద్దుకుంటాం. నివేదికల్లో లోపముందా? మేం కోరుతున్నది గొంతెమ్మ కోర్కెలా? చెప్పాలి" అని కేంద్రాన్ని కోరారు.

కిషన్‌రెడ్డి ఇంటికి వెళ్లి కలిశా

హైదరాబాద్ 20 ఏళ్ల కిందట మెట్రోకి, 25 ఏళ్ల కింద ఔటర్ రింగ్ రోడ్డుకు, అంతర్జాతీయ విమానాశ్రయానికి పునాదులు వేసుకొని, వందేళ్ల క్రితమే మూసీ రివర్ ఫ్రంట్ కట్టుకుందని రేవంత్‌రెడ్డి గుర్తు చేశారు. మెట్రో విషయంలో ఢిల్లీ తరువాత రెండో స్థానంలో ఉన్న హైదరాబాద్ ఇప్పుడు తొమ్మిదో స్థానానికి పడిపోయిందని, చిన్న చిన్న నగరాలు మెట్రో కట్టుకొని హైదరాబాద్‌ను దాటిపోతుంటే కనబడటం లేదా? అని ప్రశ్నించారు. ఢిల్లీలో కిషన్‌రెడ్డి ఇంటికి వెళ్లి ఆయన సహకరిస్తే నాలుగేళ్లు హైదరాబాద్‌ను అభివృద్ధి చేసుకుందామని విజ్ఞప్తి చేశానన్నారు. ఎవరివి రాజకీయాలు? ఎవరివి కుట్రలు? అని ప్రశ్నించారు. కోర్ అర్బన్, సెమీ అర్బన్ రీజియన్లు, రూరల్ తెలంగాణలో ప్రణాళిక బద్ధమైన అభివృద్ధి కోసం డిసెంబరు 9 లోపు విజన్ డాక్యుమెంట్ విడుదలతో, 100 ఏళ్లకు అవసరమైన ప్రణాళికలు రూపొందిస్తామని రేవంత్‌రెడ్డి ప్రకటించారు. దేశ రాజధాని ప్రజలు నివసించలేని పరిస్థితి వచ్చిందంటే ఢిల్లీలో సరైన ప్రణాళికలు లేక పోవడమే కారణమన్నారు. "వర్షాలు వస్తే చెన్నై అతలాకుతలం, ట్రాఫిక్ ఇబ్బందులతో ఎయిర్ పో ర్టుకు వెళ్లాలంటే బెంగళూరులో 6 గంటల ముందు బ యల్దేరాలి. ఇతర నగరాల నుంచిగుణపాఠాలు నేర్చుకోవాలి. న్యూయార్క్, టోక్యో, సింగపూర్‌లతో పోటీ పడాలి" అన్నారు. కేంద్రంతో మాట్లాడి ఏడాదిలో 3,000 ఎలక్ట్రిక్ బస్సులను నగరానికి అందిస్తామన్నారు.

నాయకులకు స్ఫూర్తి పీజేఆర్

జంట నగరాలలో 20-25 యేళ్లు పీజేఆర్ శకం నడిచిందని, ఉపాధి కోసం ఎవరు నగరానికి వచ్చినా వారికి అండగా నిలబడి నిజమైన ప్రజానేతగా పని చేశారని సీఎం కొనియాడారు. ఆయన పోరాటం వల్లే నగర దాహార్తిని తీర్చేందుకు కృష్ణా, మంజీరా, సింగూరు జలాలు వచ్చాయన్నారు. హైటెక్ సిటీని మహారాష్ట్రకు తరలించే కుట్రలు జరిగినపుడు స్థానిక ఎమ్మెల్యేగా పీజేఆర్ అడ్డుకున్నారని చెప్పారు. ఏవీ కళాశాలలో తాను చదువుకొనే రోజుల్లో పక్కనే పీజేఆర్ ఇల్లు జనతా గ్యారేజీలాగా పని చేస్తూ ఉండేదని గుర్తు చేసుకున్నారు. పీజేఆర్ వంతెనకు సమీపంలో ఆయన విగ్రహం ఏర్పాటుకు స్థలం చూడాలని ఆదేశించారు.

ఆనాడు నవ్వారు

విమానాశ్రయం అవతల లక్షల ఎకరాలు అందుబాటులో ఉన్నందునే 30 వేల ఎకరాల్లో భారత్ ఫ్యూచర్ సిటీ ప్లాన్ చేశామని సీఎం చె ప్పారు. ఎయిర్‌పోర్టు నుంచి మెట్రోరైల్‌తో పా టు పెద్ద హైవే కారిడార్లు నిర్మిస్తామన్నారు. 20 వేల ఎకరాలు ఓపెన్ ఏరియా, 15 వేల ఎకరాలు పార్కులతో కాలుష్యం లేని నగరం నిర్మిస్తామన్నారు. 15 వేల ఎకరాల్లో రోడ్లు, భవనాలుంటాయన్నారు. చంద్రబాబు, వైఎస్ హైటెక్ సిటీ, అంతర్జాతీయ విమానాశ్రయం, ఔటర్ రింగ్ రోడ్డుల అభివృద్ధికి పూనుకున్నపుడు అంతా నవ్వారని, ఈ రోజు అభివృద్ధిని మనం కళ్లారా చూస్తున్నామని అన్నారు."నాలాల అడ్డంకులు తొలగించి చెరువుల కబ్జాలకు విముక్తి కలిగిస్తున్నాం, రోడ్లు వెడల్పు చేస్తున్నాం. వంతెనలు, అండర్‌పాస్‌లు కడుతు న్నాం. అన్యాయంగా ఆక్రమించుకొని చెరువుల్లో కట్టిన నిర్మాణాలను హైడ్రాతో తొలగిస్తున్నాం" అని సీఎం రాజధానిలో ప్రభుత్వ కార్యక్రమాలను ఏకరువు పెట్టారు. నాగార్జున ఎన్ కన్వెన్షన్‌ను తొలగించినా, తర్వాత ప్రభుత్వ మంచి కార్యక్రమాన్ని గుర్తించి ఆయనే స్వయంగా తనను కలిసి రెండెకరాలను చెరువు అభివృదికి అప్పగించారన్నారు. నగరాభివృద్ధిలో ఒక హీరోగా ముందుంటానని నాగార్జున చెప్పారని, సీఎం గుర్తు చేశారు. బతుకమ్మ కుంట కోసం వీహెచ్ పోరాడుతున్నారని, బీఆర్ఎస్ నేతలు ఆక్రమించుకుంటే హైకోర్టులో కొట్లాడి ఆరెకరాల్లో అభివృద్ధి చేస్తున్నామన్నారు. 2029 నియోజకవర్గాల పునర్విభజనలో శేరిలింగంపల్లి నాలుగైదు అసెంబ్లీ సెగ్మెంట్లుగా మారుతుందని సీఎం అన్నారు. నలుగురైదుగురు కొత్త ఎమ్మెల్యేలను తయారు చేసే బాధ్యతను ఎమ్మెల్యే గాంధీ తీసుకోవాలన్నారు.

రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుగా డాక్టర్ నోరి దత్తాత్రేయుడు

ప్రపంచ ప్రఖ్యాత క్యాన్సర్ వైద్య నిపుణులు(అంకాలజిస్టు) డాక్టర్ నోరి దత్తాత్రేయుడు తెలంగాణ ప్రభుత్వ సలహాదారుగా నియమితులయ్యారు. ఇందుకు సంబంధించిన ఉత్తర్వులను రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు శనివారం జారీ చేశారు. రాష్ట్రంలో క్యాన్సర్ వ్యాధి నివారణ, ముందస్తు చికిత్స, మెరుగైన వైద్యసేవల అంశాల్లో ఆయన సహకారం తీసుకునేందుకు ప్రభుత్వం ఈ నియమాకం చేపట్టింది. డాక్టర్ దత్తాత్రేయుడు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఇటీవల స్వయంగా కలిసిన సంగతి తెలిసిందే.

దేశ ఆర్థిక వృద్ధిలో పీవీ పాత్ర కీలకం


పీవీ ఘాట్ వద్ద పుష్పాంజలి ఘటిస్తున్న ఉప ముఖ్య మంత్రి మల్లు భట్టి విక్రమార్క

- ప్రధాని నరేంద్ర మోదీ
- ఆర్థిక సరళీకరణతో చెరగని ముద్ర: ఖర్గే
- పీవీ సేవలు చిరస్మరణీయం: రేవంత్ రెడ్డి
- పీవీ ఇక్కడ పుట్టడం మన అదృష్టం: భట్టి
- బహుభాషా కోవిదుడు పీవీ: ఎంపీ లక్ష్మణ్
- విద్యారంగానికి ఎనలేని సేవలు: కేటీఆర్

న్యూఢిల్లీ/ హైదరాబాద్/ రాంగోపాల్‌పేట్/ భీమదేవరపల్లి, జూన్ 28 (ఆంధ్రజ్యోతి): మాజీ ప్రధాని, భారతరత్న పీవీ నరసింహారావు జయంతి సందర్భంగా పలువురు నేతలు ఆయనకు నివాళులర్పించారు. సీఎం రేవంత్ రెడ్డి జూబ్లీహిల్స్‌లోని ఆయన నివాసంలో పీవీ చిత్రపటానికి పూలమాల వేసి స్మరించుకున్నారు. హైదరాబాద్‌లోని నెక్లెస్ రోడ్డులో ఉన్న పీవీ ఘాట్ వద్ద ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, పలువురు మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, పీవీ అభిమానులు పుష్పాంజలి ఘటించారు. అలాగే గాంధీభవన్‌లో, శాసనసభ లాబీలో, పీవీ పుట్టిన ఊరు వరంగల్ జిల్లా నర్సంపేట మండలం లక్నేపల్లి, స్వగ్రామం భీమదేవరపల్లి మం డలం వంగరలో పీవీ జయంతిని ఘనంగా నిర్వహించారు. నరసింహారావు దేశానికి చేసిన సేవలను గుర్తుచేసుకున్నారు. దేశ ఆర్థిక వృద్ధిలో నరసింహారావు పాత్ర కీలకమైనదని ప్రధాని నరేంద్ర మోదీ కొనియాడారు. ఆర్థిక, రాజకీయ పరివర్తన కీలకమైన దశలో ఉన్న దేశాన్ని అభివృద్ధి మార్గంలో నడిపించారని తెలిపారు. ఆయన సేవలను ఎక్స్ వేదికగా మోదీ గుర్తు చేసుకున్నారు. దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించిన పీవీకి దేశం కృతజ్ఞతలు చెబుతోందని తెలిపారు. నరసింహారావు ప్రభుత్వం అనుసరించిన విస్తృత శ్రేణి ఆర్థిక సరళీకరణ విధానాలతో దేశం అన్ని రంగాల్లోనూ గణనీయమైన వృద్ధిని సాధించిందని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కొనియాడారు. దేశాభివృద్ధిలో ఆయనది చెరగని ముద్రన్నారు. పీవీ సంస్కరణలతో మధ్యతరగతికి ఎంతో మేలు జరిగిందన్నారు. పీవీ బహుభాషా కోవిదుడిగా, రచయితగా, ఆర్థిక సంస్కరణల పితామహుడిగా దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయారని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. పీవీ దూరదృష్టితో చేపట్టిన సంస్కరణలు దేశ ఆర్థిక వ్యవస్థకు బలమైన పునాదులు వేశాయని గుర్తు చేశారు. పీవీ తెలంగాణలో పుట్టడం మన అదృష్టమని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. దేశంలో అనేక సంస్కరణలకు ఆద్యుడు పీవీ అని కొనియాడారు. పీవీ మార్గాన్ని ప్రజా ప్రభుత్వం అనుసరిస్తోందని చెప్పారు. బీజేపీ ఎంపీ లక్ష్మణ్ మాట్లాడుతూ.. పీవీ సేవలను గుర్తిం చి ప్రధాని మోదీ ప్రభుత్వం వారికి భారతరత్న అవార్డు ఇచ్చి గౌరవించిందని గుర్తు చేశారు. గత ప్రభుత్వాలు పీవీ సేవలను విస్మరించి రాజకీయంగా ఇబ్బందులకు గురిచేశాయన్నారు. ప్రధానిగా ఆర్థిక సంస్కరణలను తెచ్చి దేశాన్ని భారీ సంక్షోభం నుంచి గట్టెక్కించిన మేధావి పీవీ నరసింహారావు అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కొనియాడారు. గురుకుల విద్యాలయాలకు అంకురార్పణ చేసి విద్యారంగానికి ఎనలేని సేవలు చేశారన్నారు.

వైభవంగా జగన్నాథ రథయాత్ర

ఆర్మూర్ రూరల్, జూన్28 (ఆంధ్రజ్యోతి): ఆర్మూర్‌లో శ్రీజగన్నాథ రథయాత్ర మహోత్సవం ఆర్మూర్ ఇస్కాన్ వారి ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. ఇస్కాన్ ఖర్ఘర్ ముంబాయి ఆలయ ఉపాధ్యక్షుడు వైష్ణవంఘ్రి సేవక్ దాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన రథయాత్రలో ఆర్మూర్ పట్టణ, చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి రథయాత్రలో పాల్గొన్నారు. ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని పెర్కిట్ వద్ద ప్రారంభమైన రథయాత్రలో ఎమ్మెల్యే పైడి రాకేష్‌రెడ్డి పాల్గొని మాట్లాడుతూ రథ యాత్రలో పాల్గొన్న భక్తులకు హిందూ జాగరణపై దిశనిర్ధేశం చేశారు. ఇస్కాన్ ద్వారా హిందు బంధువులందరు ఒక చోటికి చేరడం, ఐక్యమత్యంతో ఉండడం సంతోషకరమైనదని అదేవిధంగా దేశంకోసం ప్రతీ హిందువు ప్రాణత్యాగానికైన సిద్ధంగా ఉండాలని అన్నారు. జగనాథ రథయాత్ర పెర్కిట్, హనుమాన్ చౌరస్తా, మామిడిపల్లి చౌరస్తా, కొత్తబస్టాండ్ అంబేద్కర్ చౌరస్తా, పాతబస్టాండ్ అంగడిబజార్ మీదుగా బాలాజీ పంక్షన్ హాల్ వరకు కొనసాగింది.

బోధన్‌లో..

బోధన్‌రూరల్: హరే కృష్ణ సేవా సమాజ్ ఆధ్వర్యంలో శనివారం బోధన్‌లో చేపట్టిన శ్రీ జగన్నాథ రథయాత్ర ఘనంగా కొనసాగింది. శోభాయాత్రలో భాగంగా మహిళల కొలాటం అందరిని ఆకట్టుకున్నాయి. వేలాది సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. హనుమాన్ టెకిడి నుంచి ప్రారంభమైన జగన్నాథ రథయాత్ర కొత్త బస్టాండ్, అంబేద్కర్ చౌరస్తా మీదుగా టీటీడీ కల్యాణ మండపం వరకు కొనసాగింది. మహిళలు భజనలు, నృత్యాలతో రథం లాగుతూ శోభాయాత్ర కొనసాగింది. శోభాయాత్రలో హరే కృష్ణ సేవ సమాజ్ ప్రతినిధులు రాము ప్రభు, విఠల్ ప్రభు, వీమ్ సింగ్, పట్టణ ప్రముఖులు రవీందర్ యాదవ్, సురేష్ ఇనాని, వెంకటేష్, హరే కృష్ణ సేవ సమాజ్ ప్రతినిధులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.


బోధన్‌లో కోలాటం ఆడుతున్న మహిళలు


ఆర్మూర్‌లో జగన్నాథ రథయాత్రలో పాల్గొన్న ఎమ్మెల్యే పైడి రాకేష్‌రెడ్డి


డోలు సన్నాయిలతో నృత్యాలు చేస్తున్న భజన మండలి సభ్యులు


బోధన్‌లో రథం లాగుతున్న మహిళలు

నాగ్‌పూర్ టు కన్యాకుమారి

● లోక కల్యాణార్థం సైకిల్ యాత్ర చేపట్టిన వృద్ధుడు


భిక్కనూరు చేరుకున్న దృశ్యం

భిక్కనూరు, జూన్ 28 (ఆంధ్రజ్యోతి): దాదాపు 60 ఏళ్ల వయస్సులో లోక కల్యాణార్థం నాగ్‌పూర్ నుంచి కన్యాకుమారి వరకు సైకిల్ యాత్ర చేపట్టాడు మహా రాష్ట్రలోని నాగ్‌పూర్‌కు చెందిన రాజు పంజాబ్ రావ్ హిప్పే ఈ సైకిల్ యా త్ర శుక్రవారం రాత్రి భిక్కనూరుకు చేరుకోగా పలు హిందూ సంఘాల ప్రతినిధులు భిక్కనూరులో స్వాగతం పలికారు. శనివారం ఉదయం యాత్రను తిరిగి ప్రారంభించిన ఆయన మాట్లాడుతూ లోక కల్యాణార్థం ఈ కార్యక్రమాన్ని చేపట్టానని, ఈ నెల 19న ఈ యాత్ర ప్రారంభించడం జరిగిందన్నారు. ప్రతీ రోజు దాదాపు 100కిలో మీటర్లు ప్రయాణిస్తున్నట్లు తెలిపారు. ప్రతి రోజు భోజనానికి, చాయి కోసం రూ.180లు ఖర్చు చేయడం జరుగుతుందన్నా రు. ప్రతీఒక్కరు భక్తిమార్గంలో నడవాలని, హిందు ధర్మం కోసం ప్రతీ ఒక్కరు పాటుపడాలన్నారు. పిల్లలకు చిన్నతనం నుంచే హిందూ ధర్మం బోధించాలని సూచించారు. గతంలో ఆయోధ్య యాత్ర చేశానని తెలిపారు. ప్రస్తుతం అమరావతి, తిరుపతి, రామేశ్వరం, కాన్యకుమారి, విశాఖపట్నం, తదితర ఆధ్మాత్మిక కేంద్రాలను సందర్శించనున్నట్లు తెలిపారు.

ఈ దారిలో ప్రయాణించేదెలా..?!

● అధ్వానస్థితికి చేరిన కామారెడ్డి జిల్లా కేంద్రంలోని అశోక్‌నగర్ ప్రధాన రహదారి ● అడుగడుగునా గుంతలు
● గుంతల వద్ద పట్టణ ప్రజల నిరసన ● రోడ్డు బాగు చేయాలని అదనపు కలెక్టర్‌కు వినతి


అశోక్‌నగర్ ప్రధాన రహదారిలోని గుంత వద్ద నిరసన తెలుపుతున్న కాలనీవాసులు

కామారెడ్డి టౌన్, జూన్ 28 (ఆంధ్రజ్యోతి): పేరుకే జిల్లా కేంద్రమైన ప్రధాన రహదారులు గ్రామీణ ప్రాంతాల కంటే అధ్వానంగా తయారయ్యాయి. కామారెడ్డి బస్టాండ్ నుంచి కలెక్టరేట్‌కు వెళ్లే దారిలో చర్చి ప్రాంగణం నుంచి రైల్వే గేట్ వరకు ప్రధాన రహదారి అంతా అధ్వానస్థితికి చేరింది. అడుగడుగున గుంతలపడి వాహనదారులకు నరకప్రాయంగా మారింది. శనివారం గుంతల వద్ద ఆ ప్రాంత వాసులు నిరసన తెలపడంతో పాటు రోడ్డుబాగుచేయాలని అదనపు కలెక్టర్ విక్టర్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ అశోక్ నగర్ కాలనీ, జయశంకర్ కాలనీ, చుట్టు పక్కల గ్రామాలకు ప్రజలు పెద్ద ఎత్తున ఈ రోడ్డు ద్వారానే ప్రయాణం చేస్తారని తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే, స్థానిక అధికారి పార్టీ నాయకులు కాని, జిల్లా అధికారులు పట్టించుకోక పోవడం చాలా విచారకరమని తెలిపారు. ఈ రోడ్డు అధ్వాన్నంగా తయారై పెద్దపెద్ద గుంతలు ఏర్పడి ఈ వర్షాకాలంలో వర్షం నీరు రోడ్డుపై నిల్వడంతో వాహనదారులు ప్రమాదాల భారిన పడడం, కాలనీవాసులు సైతం కింద పడి కాళ్లు చేతులు విరిగి ప్రాణ హాని కలిగిన సందర్భాలు కూడా ఎన్నో ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ అర్కల ప్రభాకర్‌యాదవ్, జగదీష్, శ్రీనివాస్, రాజేష్, ప్రభా కర్, నాగేష్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

వేడుక ఏదైనా.. సందర్భం ఎటువంటిదైనా
- వివాహ వార్షికోత్సవం
- స్వదేశీ, విదేశీయానం
- లీగల్ ప్రకటనలు
- పదవీ విరమణ
- శ్రద్ధాంజలి
- జన్మదినం
- షష్టిపూర్తి
- జయంతి
- వర్ధంతి
- క్లాసిఫైడ్స్

మీ స్నేహితులు, శ్రేయోభిలాషులు, కుటుంబ సభ్యులకు ఆంధ్రజ్యోతిలో ప్రకటనల ద్వారా అతి తక్కువ రేట్లకే శుభాకాంక్షలు తెలియజేయండి
ఆంధ్రజ్యోతి
ప్రకటనల కొరకు సంప్రదించండి
నిజామాబాద్ : 99854 11453, 95028 11466
99854 00076, 9948406282
ఆర్మూర్ & బోధన్: 99854 11453
కామారెడ్డి & బాన్సువాడ : 99854 11453

CLASSIFIEDS

WANTED PRINCIPAL
GEETHA SCHOOL - TOOPRAN
Wanted a well - qualified and experienced lady principal
Contact No. Incharge Principal: T.Premraj-9491756073, Vice Principal: V. Rajeshwar-9493935003, Send your resumes to geethahstoopran@gmail.com
AJZ-234362

WANTED
WANTED PRE-PRIMARY, PRIMARY AND HIGH SCHOOL ENGLISH MEDIUM TEACHERS FOR ALL SUBJECTS. CELL: 6303448220, 9848990533
AJZ-234194

PLOT/ HOUSE FOR SALE
దాస్‌నగర్ నందిపేట్ రోడ్డు 850 గజాల, జాన్కంపేట్ నందు 2 ప్లెటర్స్, మారుతి నగర్ నందు 3BHK, 2BHK అపార్ట్‌మెంట్, N/E పాత ఇల్లు, N/E ప్లాటు 222 గజాలు NZB అమ్మబడును. సంప్ర: 9705656592
AJZ 234357

CHANGE OF NAME
I, JAIDI SANDHYA REDDY R/O H.NO: 3-117, BESIDE SBI, ARGUL, ARMOOR, NIZAMABAD, TS. I HAVE CORRECTION OF MY SPOUSE NAME FROM JAIDI RAGHUPATHI (OLD NAME) TO JAIDI RAGHUPATHI REDDY (NEW NAME)
AJZ 234364

CHANGE OF NAME
I, ABDUL RASHEED PASHA (OLD NAME), R/O H.NO. 3-103/1, MENDORA, BHEEMGAL MANDAL, NIZAMABAD, PIN: 503307, TG, INDIA. HEREBY DECLARE THAT I HAVE CHANGED MY NAME MOHAMMED ABDUL RASHEED AHMED PASHA (NEW NAME)
AJZ 234364

Classifieds
మీ అభిమాన ఆంధ్రజ్యోతి దినపత్రిక కల్పిస్తోంది ఒక చక్కటి అవకాశం
ప్రతి రోజు... క్లాసిఫైడ్స్
ప్రతి 4 లైన్లకు 190/- అదనపు లైన్‌కు రూ.45/- GST 5% Extra

పాఠకులకు ముఖ్య గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిటి

-: సంప్రదించవల్సిన నెంబరు :-
నిజామాబాద్: 99484 06282, కామారెడ్డి : 9985411453



ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ పేరుకుపోయిన పిచ్చిమొక్కలు

పిచ్చి మొక్కలను తొలగించాలి

భిక్కనూరు, జూన్ 28(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని ఊరడమ్మ వద్ద ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ చెత్తాచెదారం పేరుకుపోయిందని దానిని వెంటనే తొలగించాలని కాలనీవాసులు కోరుతున్నారు. నెహ్రూ విగ్రహం నుంచి మసీదు పక్కన ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ పెద్దఎత్తున చెత్త పేరుకుపోయి దుర్వాసన వస్తుందని కాలనీవాసులు తెలిపారు. గ్రామ పంచాయతీ అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని, ట్రాన్స్‌ఫార్మర్‌పైకి సైతం పిచ్చిచెట్ల తీగలు అల్లుకున్నాయని విద్యుత్ అధికారులు సైతం స్పందించి వాటిని తొలగించాలని కోరారు.

నేడు భిక్కనూరు మండలంలో ఎమ్మెల్యే పర్యటన

భిక్కనూరు, జూన్ 28(ఆంధ్రజ్యోతి): భిక్కనూరు మండలంలో కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణారెడ్డి ఆదివారం పర్యటించనున్నట్లు బీజేపీ మండల అధ్యక్షుడు ఉప్పరి రమేష్ శనివారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భిక్కనూరు మండల కేంద్రంతో పాటుగా మండలంలోని సిద్ధరామేశ్వరనగర్, గుర్జకుంట, ర్యాగట్లపల్లి గ్రామాల్లో ఎమ్మెల్యే పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి నాయకులు, కార్యకర్తలు అధికసంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

అర్హులకు ఇందిరమ్మ ఇళ్లను అందజేస్తాం

దోమకొండ, జూన్ 28(ఆంధ్రజ్యోతి): అర్హులైనా ప్రతీ ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లను అందజేస్తామని దోమకొండ మాజీ జడ్పీటీసీ తీగల తిరుమల గౌడ్ అన్నారు. శనివారం దోమకొండ మండల కేంద్రంలో లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను అందజేసి నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైనా వారందరికీ దశల వారీగా ఇళ్లను మంజూరు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు సీతారాం మధు, అబ్బబోయిన స్వామి, గోపాల్‌రెడ్డి, శమీ, రాజేందర్, రమేష్, బాలరాజు, పంచాయతీ కార్యదర్శి యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

ఆయిల్‌పామ్‌పై రైతులకు అవగాహన

మహమ్మద్‌నగర్, జూన్ 28(ఆంధ్రజ్యోతి): మహమ్మద్‌నగర్ మండలంలోని నర్వా గ్రామంలో ఆయిల్‌పామ్ సాగుపై రైతులకు ఏవో నవ్య అవగాహన కల్పించారు. ఆయిల్‌పామ్ పంట ఎన్ని రోజుల్లో చేతికి వస్తుందో పంట సాగు చేయడం ద్వారా ఏ మేర ఆర్థికంగా లబ్ధిపొందవచ్చనే దానిపై అవగాహన కల్పించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉద్యానవన అధికారి సుమన్, ఏఈవో మధుసూదన్‌రావు, ఫీల్డ్ ఆఫీసర్ హమీద్, హిందూస్థాన్ యూనిలీవర్ మేనేజర్ తదితరులు పాల్గొన్నారు.



ముదెల్లిలో సర్వే చేస్తున్న అధికారులు

రెవెన్యూ దరఖాస్తుల పరిశీలన

గాంధారి, జూన్ 28(ఆంధ్రజ్యోతి): మండలంలోని ముదెల్లి గ్రామంలో శనివారం రెవెన్యూ అధికారులు రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తులను పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామంలోని గ్రామసభలో దరఖాస్తులపై విచారణ చేపట్టి గ్రామంలోని ఫారెస్ట్ రెవెన్యూ అధికారుల జాయింట్ సర్వేను తహసీల్దార్ రేణుక చౌదరి చేపట్టారు. ఫారెస్ట్ రెవెన్యూ భూముల సమస్యలు ఉంటే సామరస్యంగా సర్వేచేసి చూసుకోవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

టీఎన్‌జీవోస్ కార్యదర్శిగా సాయిలు నియామకం

గాంధారి, జూన్ 28(ఆంధ్రజ్యోతి): టీఎన్‌జీవోస్ కేంద్ర సంఘం కార్యదర్శిగా సాయిలు నియామకమయ్యారు. తనకు కేంద్ర సంఘంలో అవకాశం కల్పించినందుకు టీఎన్‌జీవోస్ అధ్యక్షుడు మారం జగదీశ్వర్, ముజీబ్ హుస్సేన్‌ను శనవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు జగదీశ్వర్ మాట్లాడుతూ కామారెడ్డి జిల్లా శాఖలో వివిధ హోదాల్లో సాయిలు పనిచేసి ఉద్యోగుల పట్ల అంకితభావంతో సేవలు అందించి, ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ఎంతో కృషి చేశాడని తెలిపారు.



మద్నూర్‌లో గ్రామ దేవతలకు జలాభిషేకాలు చేస్తున్నరైతులు

వర్షాలు కురవాలని ఆలయాల్లో జలాభిషేకాలు

మద్నూర్, జూన్ 28 (ఆంధ్రజ్యోతి) : వర్షాలు సమృద్ధిగా కురవాలని మండల కేంద్రంలో రైతులు ఆలయాల్లో దేవతామూర్తులకు జలాభిషేకాలు చేశారు. శనివారం మండల కేంద్రంలోని నడిమి హనుమాన్ మందిరం వద్ద గ్రామస్థులు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. సమృద్ధిగా వర్షాలు కురిసి పాడిపంటలు బాగుండాలని ప్రత్యేక పూజలు చేశారు. డప్పు చప్పుళ్లతో రైతన్నలు నీళ్లను తెచ్చి ఆలయాల్లో దేవతా విగ్రహాలకు అభిషేకాలు చేసి మొక్కులు మొక్కుకున్నారు. వానలు పడాలని, పంటలు పండాలని గ్రామాలు పంటలతో కళకళలాడాలని కోరుకున్నారు.



విహోనారెడ్డిని అభినందిస్తున్న దృశ్యం

జిల్లా స్థాయి అథ్లెటిక్స్‌లో సత్తా చాటిన రిపుల్స్ విద్యార్థిని

బాన్సువాడ టౌన్, జూన్ 28 (ఆంధ్రజ్యోతి) : జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఇందిరాగాంధీ స్టేడియంలో అథ్లెటిక్స్ పోటీలను నిర్వహించారు. అండర్ - 10 బాలికల విభాగంలో బాన్సువాడ పట్టణంలోని రిపుల్స్ పాఠశాలకు చెందిన దొడ్ల విహోనారెడ్డి బంగారు పతకం సాధించింది. ఈ మేరకు పాఠశాల యాజమాన్యం అనిల్‌కుమార్ పాటిల్, ఉపాధ్యాయ బృందం, పీఈటీ గురు రంజిత్‌కుమార్‌ను ప్రత్యేకంగా అభినందించారు.

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి రూ. లక్ష రుణ సౌకర్యం



కిష్టాపూర్‌లో ఇళ్ల నిర్మాణ పనులను పరిశీలిస్తున్న ఎంపీడీవో

బీర్కూర్, జూన్ 28 (ఆంధ్రజ్యోతి): ఇందిరమ్మ లబ్ధిదారులు కోరుకుంటే లక్ష రూపాయల వరకు రుణ సౌకర్యం కల్పిస్తామని ఎంపీడీవో మహబూబ్ అన్నారు. శనివారం ఆయన బీర్కూర్ మండలంలోని కిష్టాపూర్, చించోల్లి గ్రామాల్లో పర్యటించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను పరిశీలించారు. కొత్తగా నిర్మించుకునే వాటికి మార్కౌట్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్లు నిర్మించుకునే లబ్ధిదారులు స్వయం సహాయక సంఘాల్లో సభ్యులై ఉండి, వారికి రుణ సౌకర్యం కావాలని కోరుకుంటే బ్యాంకు లింకేజీ, స్త్రీ నిధి ద్వారా లక్ష రూపాయల రుణ సౌకర్యం కల్పిస్తామని అన్నారు. ఇళ్లు మంజూరు అయిన లబ్ధిదారులు వెంటనే ఇళ్ల నిర్మాణ పనులు ప్రారంభించాలని అన్నారు. ప్రారంభించిన వారు పనులు వేగవంతం చేయాలన్నారు. గ్రామ పంచాయతీ కార్యదర్శులు ప్రత్యేక దృష్టి సారించి పనులు చురుకుగా కొనసాగేలా చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో పంచాయతీ కార్యదర్శులు, ఐకేపీ సిబ్బంది, ఉపాధి హామీ సిబ్బందితో సమావేశం అయ్యారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు, గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణ, ఆయిల్ బాల్స్ తయారి, ఉపాధి హామీ పనులపైన పురోగతి, స్వచ్ఛ భారత్ పైన సిటిజెన్ ఫీడ్ బ్యాక్ స్పీడ్ అప్ చేయడం, గ్రామ పంచాయతీ ట్రాక్టర్‌లకు ఇన్సూరెన్సు రెన్యువల్ చేయుట తదితర అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం గంగాధర్, ఏపీవో అక్మల్, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం వేగవంతం చేయాలి

నిజాంసాగర్: ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని ఎంపీడీవో సూర్యకాంత్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో గల ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ గ్రామంలో సానిటేషన్ పనులను, ఇందిరమ్మ ఇళ్లకు ముగ్గురు పంచాయతీ కార్యదర్శులు బాధ్యతగా తీసుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల పరిశీలన

ఎల్లారెడ్డి రూరల్: ఎల్లారెడ్డి మండల పరిధిలోని మాల్కాపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను శనివారం ఎంపీడీవో ప్రకాష్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల అర్హుల జాబితాలో మొదటి విడతలో ఎంపికైన లబ్ధిదారులు చేపట్టిన నిర్మాణాలను వేగవంతం చేయాలని అన్నారు. ప్రభుత్వ నిబంధనల మేరకు ఇళ్లు నిర్మిస్తున్న వారికి సకాలంలో బిల్లులు అందుతాయన్నారు. ప్రభుత్వ సహకారంతో పేదలు సొంతింటి కలను సాకారం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి ప్రదీప్, తదితరులు పాల్గొన్నారు.



మల్కాపూర్‌లో ఇందిరమ్మ ఇంటి నిర్మాణాన్ని పరిశీలిస్తున్న దృశ్యం

విద్యాశాఖ మంత్రిని వెంటనే నియమించాలి

● ఏఐఎస్ఎఫ్ జాతీయ సమితి సభ్యుడు రఘురాం నాయక్

బాన్సువాడ టౌన్, జూన్ 28 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం తెలంగాణ విద్యాశాఖకు విద్యాశాఖ మంత్రిని వెంటనే నియమించాలని ఏఐఎస్ఎఫ్ జాతీయ సమితి సభ్యుడు రఘురాం నాయక్ డిమాండ్ చేశారు. శనివారం పట్టణంలోని ఆర్అండ్‌బీ అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. విద్యాసంవత్సరం ప్రారంభమై 16 రోజులు గడుస్తున్నా విద్యాశాఖ మంత్రి లేకపోవడం సిగ్గు చేటన్నారు. విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మండిపడ్డారు. విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని, ఫీజు రీయంబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించాలని, గురుకులాలకు సొంత భవనాలను నిర్మించాలని ఆయన డిమాండ్ చేశారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ శివప్రసాద్, కో కన్వీనర్ సంపత్, మండల కన్వీనర్ వంశీ, విఠల్, అర్జున్, సురేష్, సంతోష్ తదితరులున్నారు.



జసింతను అభినందిస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి

జసింత భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను చేరుకోవాలి

● సీఎం రేవంత్‌రెడ్డి

జుక్కల్, జూన్ 28 (ఆంధ్రజ్యోతి): జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు కూతురు తోట జసింత లండన్‌లో ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్‌లో ఎల్ఎస్ఈలో గ్రాడ్యుయేషన్ పూర్తి చేయడంతో జుక్కల్ ఎమ్మెల్యే కుటుంబ సభ్యులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాసానికి శనివారం వెళ్లి కలవగా తోట జసింతకు ముఖ్యమంత్రి అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భవిష్యత్తులో ఉన్నత చదువులు చదివి విజయాలు సాధించాలని ఆయన అన్నారు. నేటి సమాజంలో విద్యార్థులు తల్లిదండ్రులు గర్వపడేలా ఉన్నత చదువులు చదువుతున్నారని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు ఆయన సతీమణి పాల్గొన్నారు.

విద్యార్థుల సంరక్షణ అధ్యాపకుల బాధ్యత

● ఆర్‌సీవో గంగారాం

నిజాంసాగర్, జూన్ 28 (ఆంధ్రజ్యోతి): ప్రతీ విద్యార్థి బాధ్యత అధ్యాపకులుదే అని ఆర్‌సీవో గంగారం అన్నారు. శనివారం మండల కేంద్రంలో గల గిరిజన గురుకుల బాలుర పాఠశాలను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలల్లో ఉన్న ప్రతీ విద్యార్థిని సంరక్షించాల్సిన బాధ్యత ప్రతీ అధ్యాపకుడు తీసుకోవాలన్నారు. పాఠశాలలో పరిశుభ్రంగా ఉంచాలని సంబంధిత సిబ్బందిని ఆదేశించారు. అనంతరం రికార్డులను పరిశీలించి ఆధ్యాపకులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మాధవరావు వైస్ ప్రిన్సిపాల్ పోశెట్టి, రాహుల్, అశ్విన్, ప్రవీణ్ తదితరులున్నారు.

ఫర్టిలైజర్ దుకాణాల్లో స్టాక్ బోర్డులు ఏర్పాటు చేయాలి

● మండల వ్యవసాయ అధికారి అనిల్‌కుమార్

లింగంపేట, జూన్ 28 (ఆంధ్రజ్యోతి) : ఫర్టిలైజర్ దుకాణాల్లో స్టాక్ బోర్డులు తప్పని సరిగా ఏర్పాటు చేయాలని మండల వ్యవసాయ అధికారి అనిల్‌కుమార్ అన్నారు. ఆయన శనివారం లింగంపేట మండల కేంద్రంలోని పలు విత్తనాలు, ఫర్టిలైజర్ దుకాణాల్లో తనిఖీలు చేశారు. దుకాణంలో ఉన్న స్టాక్‌ను పరిశీలించారు. స్టాక్ రిజిస్టర్‌లను తప్పని సరిగా సరి చూసుకోవాలని దుకాణ యజమానులకు సూచించారు. రైతులకు ఎరువులను ఈపీఓఎస్ మిషన్‌ల ద్వారానే ఇవ్వాలని ఆయన తెలియజేశారు. రైతులకు విక్రయించిన ఎరువులు, మందులకు రషీదులను ఇవ్వాలని ఆయన ఆదేశించారు.

యువత అన్నిరంగాల్లో ముందుండాలి

భిక్కనూరు, జూన్ 28(ఆంధ్రజ్యోతి): యువత అన్ని రంగాల్లో ముందుండాలని భిక్కనూరు ఎస్సై ఆంజనేయులు, భిక్కనూరు టీయూ సౌత్ క్యాంపస్ ప్రిన్సిపాల్ సుధాకర్‌గౌడ్ అన్నారు. శనివారం భిక్కనూరు మండలంలోని బీటీఎస్ చౌరస్తాలో గల తెలంగాణ యూనివర్సిటీ సౌత్‌క్యాంపస్‌లో ఎన్ఎస్ఎస్, నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో యువ ఉత్సవ్ 2047 కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పెయింటింగ్, కవిత్వం, మొబైల్ ఫోటోగ్రఫీ, కల్చరల్ ట్రెడిషనల్, ఫోక్, సైన్స్ ఎగ్జిబిషన్ మేళా వ్యక్తిగత, గ్రూప్ విభాగాల్లో నిర్వహించి ప్రతిభ చూపిన వారికి నగదు బహుమతులను అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ యువత చెడువ్యసనాలకు దూరంగా ఉండి ఒక లక్ష్యంతో ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు అంజయ్య, హరిత, నెహ్రూ యువకేంద్రం జిల్లా అధికారి శైలీ, అధ్యాపకులు యాలాద్రి, రాజేశ్వరీ, మోహన్‌బాబు, లలిత, సబిత, నర్సయ్య, రమాదేవి, విద్యార్థుఉల పాల్గొన్నారు.

మహిళలను గౌరవించాలి

సదాశివనగర్, జూన్ 28(ఆంధ్రజ్యోతి): మహిళలను గౌరవించిన చోట దేవతలు ఉంటారని ఇన్‌స్పైర్ సొసైటీ ఫర్ రూరల్ డెవలప్‌మెంట్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షురాలి సోలంకి రవళి అన్నారు. స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఆదర్శ పాఠశాలలో మహిళా సాధికారత అంశంపై శనివారం కార్యశాల నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యత్రనార్యంతు పూజ్యతీరమంతే తత్ర దేవత ఎక్కడైతే మహిళలు అన్నిరంగాల్లో రాణించినప్పుడే మహిళా సాధికారత అనేది సాధ్యమవుతుందన్నారు. ప్రస్తుతం మహిళలు అన్నిరంగాల్లో రాణిస్తున్నారని అన్నారు. మహిళల కోసం చాలా చట్టాలు, న్యాయహక్కులు ఉన్నాయని వాటిని సరైనా దారిలో ఉపయోగించుకుంటు మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రాజారెడ్డి, వైస్‌ప్రిన్సిపాల్ నాగరాజు, సిబ్బంది, సంస్థ ప్రతినిధులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

● రామారెడ్డి ఎంఈవో నిట్టూరి ఆనంద్‌రావు

రామారెడ్డి, జూన్ 28 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని రామిరెడ్డి ఎంఈవో నిట్టూరి ఆనంద్‌రావు పేర్కొన్నారు. రామారెడ్డి మండల కేంద్రంలో ప్రధానోపాధ్యాయులకు శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన పాఠశాలకు రిసీవ్ చేసుకున్న టెక్ట్స్ బుక్స్ వర్క్ బుక్స్, నోట్ బుక్స్ యూనిఫామ్ ఆన్ లైన్లో ఎంట్రీ చేయుట, ప్రతిరోజు విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించలని ఎండీఎం యాప్ నందు ఎంతమంది విద్యార్థులు భోజనం చేశారు. నమోదు చేయుట గురించి ప్రతిరోజు ప్రార్థన ముగియగానే విద్యార్థుల ముఖ హాజరు ఫోన్లో తీయవలెనని తెలియజేస్తూ బడిబాట యందు ఉపాధ్యాయులు ప్రతి విద్యార్థి ఇంటింటికి వెళ్లి మన పాఠశాలలో గల వసతులు నాణ్యమైన విద్య ప్రభుత్వ పాఠశాలలో లభిస్తుందని వారిలో నమ్మకం కలిగించడంతో ఈ విద్యా సంవత్సరం నందు ప్రైవేట్ పాఠశాలల నుండి మన పాఠశాలలో చేరుతున్నారని తెలుపగలరని తెలిపారు. నమ్మకాన్ని తల్లిదండ్రులలో కలిగించాలని మంచి నాణ్యమైన విద్య నాణ్యమైన భోజనం అందించాలని పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలని తెలియజేయాలని పలు సలహాలు, సూచనలు, పద్ధతులను వివరించారు. ఈ సమావేశంలో మండల ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలి

లింగంపేట, జూన్ 28 (ఆంధ్రజ్యోతి) : లింగంపేట మండలంలో మండల విద్యావనరుల కేంద్రం పరిధిలో ఉన్న ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల వివరాలను యూడైస్ ప్లస్‌లో ఆన్‌లైన్ నమోదు చేయాలని ఎంఈవో శౌకత్ అలీ తెలిపారు. జిల్లా విద్యాధికారి సూచన మేరకు మండలంలోని ప్రధానోపాధ్యాయులకు ఒక రోజు శిక్షణను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలియజేశారు. విద్యార్థుల యూడైస్ ప్లస్ ఆధారంగానే విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, యూనిఫాం, వర్క్ బుక్స్, మధ్యాహ్న భోజనం బిల్స్, పాఠశాలల నిధులు, టీచర్ సాంక్షన్ పోస్టులు వస్తాయని ఆయన తెలియజేవారు. విద్యార్థుల అటెండెన్స్ డీఎస్ ఎఫ్ఆర్ఎస్, యాప్‌లో తీసుకోవాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో మండలంలోని వివిధ పాఠశాలల ప్రధనోపాధ్యాయులు, సీఆర్‌పీలు గంగాధర్, సత్యనారాయణ, రాజు, విజయ్‌లతో పాటు సిబ్బంది ఉన్నారు.

మాయ చేసి మాయం చేస్తున్నారు!

(5వ పేజీ తరువాయి)

హాజరు మాత్రం పడింది ఇదేలా సాధ్యం అని మిగిలిన సిబ్బంది ఆరా తీయడంతో తన దూత హాజరు వేసినట్లు విషయం బయటకు పొక్కింది. ఆ సమయంలోనే లోతుగా విచారణ చేపట్టి ఉంటే సదరు వైద్యుడి పనితీరు బట్టబయలు అయ్యేది. ప్రస్తుతం ఎన్ఎంసీ ముఖ హాజరును ప్రవేశపెట్టడంతో నిత్యం ఆసుపత్రిలో సదరు వైద్యుడు కనిపిస్తుంటే సిబ్బంది ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. ఇక ఓ గైనిక్ వైద్యురాలు నేరుగా బయట వ్యక్తులతో పరీక్షలు చేయించి రూ.4వేలను లాగుతోంది. రోజుకు కనీసం 10 నుంచి 15 ప్రసవాలు జరిగిన ఇలా 15 రోజుల పాటు సదరు వైద్యురాలు డ్యూటీ చేస్తే ఎన్ని డబ్బులు వసూళ్లు చేస్తుందో చెప్పనక్కరలేదు. గతంలో కొందరు వైద్యులు హాజరుకాకున్నా నగదు, గిఫ్ట్‌ల రూపేనా కొందరికి అందించి హాజరును మాయ చేశారనే ఆరోపణలు ఉన్నాయి. ఇన్ని జరుగుతున్నా ఉన్నతాధికారులు పర్యవేక్షణ మరవడంతోనే ఇదంతా చోటు చేసుకుంటుంది. ఇప్పటికైనా హెచ్‌డీఎస్ మీటింగ్‌లు పెట్టి ప్రజాప్రతి నిధులను భాగస్వామ్యం చేస్తారో.. లేదా ఇష్టారీతిన వ్యవహరిస్తున్నా.. గతంలో మాదిరే చూస్తూ ఊరుకుంటారో వేచి చూడాలి.

విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే వేటు తప్పదు

(5వ పేజీ తరువాయి)

సారించాను. ఎక్కువగా జాతీయ రహదారులైన 44, 161, మూల మలుపు ఉన్న ప్రాంతాల్లోనే రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. జిల్లాలో 28 బ్లాక్ స్పాట్‌లను గుర్తించాం. ఒక్కో బ్లాక్ స్పాట్‌ను ఎస్ఐ లేదా సీఐ దత్తత తీసుకుని అక్కడ ప్రమాదాలు జరగకుండా ప్రతీ మూడు నెలలకోసారి చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది. ఇలా కామారెడ్డి - మాచారెడ్డి మండల మధ్యలో ఉన్న ఉగ్రవాయి మైసమ్మ బ్లాక్ స్పాట్ వద్ద జరుగుతున్న ప్రమాదాలతో ప్రాణ నష్టం జరుగుతుంది. స్థానికంగా ఉండే ఇన్‌స్పెక్టర్ మూడు నెలలుగా పర్యవేక్షిస్తూ వచ్చారు. అప్పటి నుంచి ఒక్క ప్రమాదం కూడా జరగడం లేదు. మూల మలుపుల వద్ద ఇరువైపుల స్పీడ్ కంట్రోల్ సిస్టంను ఏర్పాటు చేశాం. ఇలా మిగితా బ్లాక్ స్పాట్‌ల వద్ద ఎస్ఐలు లేదా సీఐలు పర్యవేక్షిస్తూ ప్రమాదాలు జరగకుండా కార్యాచరణను రూపొందించాం. అదేవిధంగా మద్యం తాగి వాహనాలు నడపడంతోనే రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయి. డ్రంకెన్ డ్రైవ్‌లో పట్టుబడే వాహనదారుల లైసెన్స్‌ను మూడు నెలల పాటు రద్దు చేసేందుకు ఆర్‌టీఏతో ప్రత్యేక చర్యలు తీసుకోనున్నాం.

ఆంధ్రజ్యోతి: ఇసుక అక్రమ రవాణాపై ఎలాంటి నిఘా పెడుతున్నారు?

ఎస్పీ : జిల్లాలో ఇసుక అక్రమ రవాణా జరగకుండా పటిష్టమైన నిఘా పెట్టడంతో పాటు అక్రమ దందాపై ఉక్కుపాదం మోపాం. జిల్లాలో ఎక్కడ ఇసుక అక్రమ రవాణా జరగకుండా పోలీసుశాఖ చర్యలు తీసుకుంటుంది. రెవెన్యూ, మైనింగ్, ఫారెస్ట్ శాఖల సమన్వయంతో ఇసుక అక్రమ రవాణా జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపడుతున్నాం. ఎవరైన ఇసుకను అక్రమంగా తరలిస్తే వారిపై కేసులు నమోదు చేసి వాహనాలను సీజ్ చేస్తున్నాం. ఇసుక అక్రమ రవాణా చేసే వారి సమాచారం పోలీసులకు అం దిస్తే వెంటనే చర్యలు తీసుకుంటాం.

ఆంధ్రజ్యోతి: పోలీసుశాఖలో కారుణ్య నియామకాలు జరుగుతున్నాయా?

ఎస్పీ: జిల్లా పోలీసుశాఖలో ఇటీవల పలువురికి కారుణ్య నియామకాలు చేపట్టాం. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా తక్కువ సమయంలోనే ఇద్దరికి కారుణ్య నియామకాల ద్వారా పోలీసుశాఖలో ఉద్యోగాలు కల్పించాం. గాంధారి మండల కేంద్రంలో రోడ్డు ప్రమాదంలో చనిపోయిన కానిస్టేబుల్ రవి భార్య సౌమ్యకు, మరో ఏఆర్ కానిస్టేబుల్ రమేష్ మృతి చెందడంతో అతని కుమార్తె మానసకు ఇటీవల పోలీసు శాఖలో కారుణ్యా నియామకం కింద ఉద్యోగం కల్పించాం. వీరితో పాటు మరో ఇద్దరు నియామకాలకు దరఖాస్తు చేసుకున్నప్పటికీ అర్హత లేకపోవడంతో ఆపాం. మరో ఇద్దరు ఇతర శాఖల్లో ఉద్యోగాలు కల్పించాలని రిక్వెస్ట్ పెట్టుకున్నారు.

డోంగ్లీలో ఒకరి ఆత్మహత్య

మద్నూర్, జూన్ 28 (ఆంధ్రజ్యోతి) : డోంగ్లీ మండలం లింబూర్ గ్రామానికి చెందిన కిస్వే సంజయ్(45) శనివారం కడుపు నొప్పి భరించలేక డోంగ్లీ శివారులోని ఒక చెట్టుకు తాడుతో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు మద్నూర్ ఎస్సై విజయ్ కొండ తెలిపారు. మృతుడి తమ్ముడు కిస్వే విలాస్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని శవ పంచానామా చేసి పోస్టుమార్టంకు మద్నూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించామని వెల్లడించారు.



పర్మల్లతండాలో బ్లీచింగ్ పౌడర్ వేస్తున్న పంచాయతీ సిబ్బంది

మాలోత్‌తండాలో ఒకరికి డెంగ్యూ

● అప్రమత్తమైన వైద్య సిబ్బంది

లింగంపేట, జూన్ 28 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని మాలోత్ తండాలో ఒకరికి డెంగ్యూ సోకడంతో శనివారం లింగంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది అప్రమత్తమయ్యారు. తండాకు చెందిన రామావత్ అరుణకు డెంగ్యూ జ్వరం వచ్చినట్లు నిర్ధారణ కావడంతో ఆమెకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యం అందించారు. తండాలో వైద్య శిబిరం ఏర్పాటు చేసి వైద్యపరీక్షలు నిర్వహించారు. తండాలో పరిసరాలను శుభ్రం చేశారు. డెంగ్యూ వ్యాధి లక్షణాలను వివరించారు. వ్యాధులు రాకుండా ఉండేందుకు తీసుకోవలసిన జాగ్రత్తలను వారికి వివరించారు. కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు రాంబాయి, పంచాయితీ కార్యదర్శి రాజ్యలక్ష్మి, ఆరోగ్య సిబ్బంది పరీదా, యాదగిరి, రాధికలతో పాటు ఆశా వర్కర్లు ఉన్నారు.

బీఆర్ఎస్ నాయకుడికి మాజీ ఎమ్మెల్యే పరామర్శ

భిక్కనూరు, జూన్ 28 (ఆంధ్రజ్యోతి): మండలంలోని తిప్పాపూర్ గ్రామానికి చెందిన వంగేటి దుర్గారెడ్డి తండ్రి ఎల్లారెడ్డి ఇటీవల మరణించాడు. ఈ విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే గంపగోవర్ధన్ దుర్గారెడ్డి, కుటుంబసభ్యులను పరామర్శించి ఓదార్చారు. అనంతరం మృతుడి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.

పాస్‌పోర్ట్ పోయినది

కామారెడ్డి పట్టణములో గల మా ఇంటి నుండి ఆటోలో కొత్త బస్టాండువ వెళ్ళు దారిలో M295580 గల ఒరిజనల్ పాస్‌పోర్ట్ పోయినది. దొరికినవారు ఈ క్రింది అడ్రస్‌కు సంప్రదించగలరు. దా॥ కాముని భూనాథ రెడ్డి, R/o H.No.1-5-55, గొదాంరోడ్, కామారెడ్డి, సెల్: 9849116407

విద్యార్థులకు సర్టిఫికెట్లను అందజేయాలి



తహసీల్దార్‌కు వినతిపత్రాన్ని అందజేస్తున్న దృశ్యం

భిక్కనూరు, జూన్ 28 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులకు సర్టిఫికెట్ల మంజూరులో ఆలస్యం కాకుండా తగు చర్యలు తీసుకోవాలని కోరుతూ భిక్కనూరు తహసీల్దార్‌కు సునీతకు తెలంగాణ విద్యార్థి పరిషత్ ప్రతినిధులు శనివారం వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు గంధం సంజయ్ మాట్లాడుతూ విద్యా సంవత్సరం ప్రారంభం కాగా విద్యార్థులకు కావాల్సిన ఆదాయం, కుల సర్టిఫికేట్లలో చాలా జాప్యం జరుగుతుందని, దీంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆరోపించారు. విద్యార్థులకు కావాల్సిన సర్టిఫికెట్లను త్వరగా అందేలా తహసీల్దార్ వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. మీ సేవ కేంద్రాల నిర్వాహకులు సైతం విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని వారు తీరు మార్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నియోజక వర్గ ఇన్‌చార్జి ఎండీ సమీర్, మండల ప్రతినిధులు యోగేష్, నరేందర్, తదితరులు పాల్గొన్నారు.

సినిమా గైడ్ కామారెడ్డి



కామారెడ్డి

దర్శన్ - సితారే జమీన్ ఫర్
ప్రియా 70 - 8 వసంతాలు
ప్రియా 35 - కుబేరులు

బాన్సువాడ

మహేశ్వరి - కన్నప్ప
వెంకటేశ్వర - శ్రీశ్రీశ్రీరాజావారు

చికెన్ ధరలు



రకం	:	లైవ్	విత్‌స్కిన్	స్కిన్‌లెస్
సుగుణ (కిలో)	:	120	140	170
వెన్‌కాబ్(కిలో)	:	130	160	190

